

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 26 సెప్టెంబర్ 2024 17 పేజీలు


## ఘనంగా బతుకమ్మ

# దసరా ఉత్సవాల ఏర్పాట్లు



### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

రానున్న బతుకమ్మ, దసరా పండగ ఉత్సవాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆధ్వర్యంలో రైతు వేదిక ఆవరణలో వేములవాడ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడం వలన గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుందని రానున్న దసరా బతకమ్మ దీపావళి పండగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు, ఇన్చార్జిలు ప్రభుత్వం తరఫున చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నేటి నుంచే వాటిని పరిష్కరిస్తూ పండగ నాటికి సరియైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారులు, ప్రజలు చెప్పేది వింటూ ముందుకు పోతుం దని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్లను సుందరంగా చూపరులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.



2లో

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

## బియ్యం అందజేసిన అధికారులు

### సూర్య" కథనానికి స్పందన

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని చర్ల కొండాపూర్ గ్రామంలో గత నెల రోజుల నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తినడానికి బియ్యం అందకపోవడంతో "మధ్యాహ్న భోజనానికి అరువు బియ్యం", నెలరోజులుగా అందనీ బియ్యంతో విద్యార్థుల పాట్లు" అనే శీర్షికన బుధవారం వార్త కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన మండల అభివృద్ధి అధికారి చిరంజీవి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సంబంధిత (మిగతా 2లో)

సూర్య ఎఫెక్ట్




వెనుకబడిన తరగతుల బాలికల కళాశాల

## వసతి గృహములో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వెనుకబడిన తరగతుల బాలికల కళాశాల వసతి గృహ సముదాయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలు (మిగతా 2లో)





ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను 2లో

## త్వరితగతన పరిష్కరించాలి..

- ఆదివాసి, గిరిజనుల భూములను కబ్జా కాకుండా కాపాడాలి..
- అట్రాసిటీ కేసుల పరిహారం సకాలంలో అందించుటకు చర్యలు
- ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





కమిషనరేట్ స్థాయి

## పోలీస్ డ్యూటీ మీట్ పోటీల నిర్వహణ

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి** 2లో



## రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించండి

**సూర్య-గోదావరిఖని** 2లో

- ప్రసూతి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మంజూరు
- పాత స్టాఫ్ క్వార్టర్ లను రిన్నోవేట్ చేసి టీబీ కేర్ యూనిట్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



# ఘనంగా బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు

*(మొదటి పేజీ తరువాయి)*

గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, ఇన్చార్జిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధిలైట్లు వెలిగేల చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సూచనలను సలహాలు పాటిస్తూ ముందుకు పోవాలన్నారు. ఇంటి నిర్మాణ పర్మిషన్ విషయంలో అధికారులు జాప్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు. అనుమతుల మంజూరు విషయంలో ఏమైనా ఇబ్బందులు వస్తే పై అధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లతో, గ్రామ కార్యదర్శులతో గ్రామాలలో ఏ ?ఏ సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. వారు చేపడుతున్న పనులు, శానిటేషన్, విద్యుత్ దీపాలు, ఇంటి నిర్మాణ పర్మిషన్ లు,పెండింగ్ పనుల వివరాలపై ఆరా తీశారు. ప్రతీ రోజూ గ్రామాల్లో శానిటేషన్ పనులు నిర్వహించాలని, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. వీధిలైట్లు వెలిగేలా చూడాలని పేర్కొన్నారు. ప్రతీ గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు పేర్లు, ఫోన్ నెంబర్ లు తో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించాలని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్ వ్యవస్థ లో ఉన్న విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. రానున్న బతుకమ్మ దసరా పండగ నాటికి గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ డీపీఓ శేషాద్రి, డీఎల్పీఓ గీత, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతన పరిష్కరించాలి..

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో ప్రభుత్వ అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలను అందించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటైన తర్వాత మొదటి సరిగా ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కమిటీకి ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్ లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. దళిత వర్గానికి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సకాలంలో న్యాయం జరిగేలా చూడటం తమ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పెండింగ్‌లు ఉన్న వివాదంలో లేని భూములను, ఆదివాసీలు, గిరిజనుల భూములు కబ్జా కాకుండా చూడాలని, వారు కంప్లైంట్ ఇచ్చిన వెంటనే ఎఫ్. ఐ. ఆర్ నమోదు చేసి విచారణ చేయాలని, ఆర్థికంగా చాలా చిన్న కుటుంబాల వారు ఉంటారని, వారికి అన్యాయం జరుగకుండా చూడాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారంలో ఎటువంటి జాప్యం లేకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి జిల్లాకు నిధులు తీసుకువస్తానని తెలిపారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని జాగ్రత్తగా వ్యవహరించి తప్పు చేసిన వారిని శిక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎటువంటి జాప్యం లేకుండా త్వరగా



పరిష్కరించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని తెలిపారు. రాయికల్ మండలంలోని కోయ గూడెం గ్రామంలో ఆదివాసిలకు విద్యుత్ సౌకర్యం కల్పించుటకు గ్రామాన్ని విజిట్ చేసి రిపోర్ట్ సమర్పించాలని జగిత్యాల ఆర్డీఓ ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు, బాధితులకు అందించవలసిన పరిహారంపై కమిటీ సభ్యులు చర్చించారు. సమావేశంలో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల శాసన సభ్యులు డాక్టర్ కె. సంజయ్, ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జగిత్యాల, మెట్ పల్లి డీఎస్పీలు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, వివిధ శాఖల అధికారులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించండి

**సూర్య-గోదావరిఖని:**

ఎంతో నమ్మకం, భరోసాతో ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో జరుగుతున్న ఐసియూ, పోస్ట్ ఆపరేటివ్ వార్డు రినోవేషన్ పనులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఇంకా కావలసిన ఏర్పాట్లు, అవసరమైన అంశాల ను తెలపాలని వైద్యులకు సూచించారు. గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రసూతి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మంజూరు కావడం జరిగిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి స్టాఫ్ పాత క్వార్టర్స్ ను రెనోవేట్ చేసి టీబీ కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి రెండు బ్లాకుల మధ్య రోడ్డు, లైటింగ్ సౌకర్యం కల్పించాలని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో విద్యుత్ సమస్యల నేపథ్యంలో ప్రత్యేక ఫీడర్ లైన్ అందించాలని ఆసుపత్రి వర్గాలు తెలియజేసిన నేపథ్యంలో వెంటనే స్పందించిన కలెక్టర్ ప్రత్యేక ఫీడర్ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. సింగరేణి మెడికల్ కాలేజ్ నిర్వాహణకు సంబంధించి సమీక్షించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, సింగరేణి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

## "స్వచ్ఛతా హీ సేవా" ర్యాలీలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో పరిసరాల పరిశుభ్రత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు.జగిత్యాల జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో "స్వచ్ఛతా హీ సేవా" ర్యాలీ ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఓల్డ్ హైస్కూల్ నుంచి మొదలైన ర్యాలీ తహసీల్ ఆఫీసు మీదుగా పాత బస్టాండ్ దగ్గర మానవహారం ఏర్పాటు చేసి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు, వివిధ బ్యాంకుల సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ




స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జగిత్యాల జిల్లాను పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పుడు కృషి చేస్తున్నారని అందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త డబ్బాలలో మాత్రమే వేయాలని తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని సూచించారు. చెత్తను రోడ్లపై వేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తి విష జ్వరాలు వ్యాపించే అవకాశం ఉందని అందుకే ప్రతి ఒక్కరూ చెత్తను వాహనాలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, డీఆర్డీఏ పీడీ రఘువరన్, డిడబ్ల్యూఓ నరేష్, ఆర్డీఓ మధుసూదన్, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, వివిధ బ్యాంకుల, శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బియ్యం అందజేసిన అధికారులు

*(మొదటి పేజీ తరువాయి)*

అధికారులు మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరిపడ బియ్యాన్ని అందజేశారు.దీంతో విద్యార్థుల అవస్థలను జిల్లా కలెక్టర్ దృష్టికి,ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్ళిన "సూర్య" పత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెనుకబడిన తరగతుల బాలికల కళాశాల వసతి గృహములో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*(మొదటి పేజీ తరువాయి)*

అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ ను,కిచెన్ షెడ్ ను పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను, మెనును అడిగి తెలుసుకున్నారు. ప్రాంగణంలో మొక్కలు క్రమ పద్ధతిలో పెంచాలని తెలిపారు. వసతి గృహంలో బాలికలు కు సరిపడా బెడ్స్ ను మంజూరు చేస్తాము అని అన్నారు. కోతుల బెడద లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలి అని అన్నారు.మంచిగా చదువుకొని భవిష్యత్ లో రాణించాలని విద్యార్థుల కు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఎం అనిల్ ప్రకాష్, వార్డెన్ శ్రీదేవి ఉన్నారు

# కమిషనరేట్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీల నిర్వహణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో పనిచేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి బుధవారంనాడు వివిధ విభాగాల్లో కమిషనరేట్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ ఎంపిక కొరకు కమిషనరేట్లు, జిల్లాల వారీగా ఈ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పోటీల్లో ముఖ్యంగా ఫోరెన్సిక్ సైన్స్ , క్రైమ్ ఇన్వెస్టిగేషన్, చట్టాలు , మెడికో లీగల్ టెస్ట్ , ఫింగర్ ప్రింట్ సైన్స్ , క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ, క్రైమ్ సీన్ పరిశీలన , ఆంటీ సాబొటేజ్ చెకింగ్ లో భాగంగా వాహనాల చెకింగ్ , గ్రౌండ్ తనిఖీ , రూమ్ తనిఖీ , యాక్సిస్ కంట్రోల్ లో నైపుణ్యత, కంప్యూటర్ పై అవగాహన, డాగ్ స్క్వాడ్ లో ట్రాకింగ్ , ఎక్స్ప్లోజివ్ మరియు నార్కోటిక్ విభాగాల్లో పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జోనల్ స్థాయి తర్వాత రాష్ట్ర స్థాయిలో మరల పోటీలు నిర్వహించి ఎంపికలు వుంటాయని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపిక అయినవారికి శిక్షణ అనంతరం ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. ఈ డ్యూటీ మీట్ పోటీల్లో కమిషనరేట్ లోని అన్ని విభాగాలు, డివిజన్ ల నుండి అధికారులు సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# అంకిత భావంతో పని చేసి మంచి పేరు తీసుకురావాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- మర్యాదపూర్వకంగా ఎస్పీ నీ కలిసిన ట్రైనీ ఎస్ఐలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే తమ ఉద్యోగ బాధ్యతలకు, వ్యక్తిగతంగా తమకి మంచి పేరు సంపాదించుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఎస్ఐలకు సూచించారు. జిల్లాకు కేటాయించబడిన ట్రైనీ ఎస్.ఐ.లు బుధవారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు పోలీసు డిపార్ట్మెంట్, అలాంటి శాఖలో నియమితులైన మీరందరూ క్రమశిక్షణతో మెలగాలని, విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తూ, అన్నిరకాల డ్యూటీలను తెలుసుకోవాలని అన్నారు. డ్యూటీల గురించి తెలిసినప్పుడే, సిబ్బందితో డ్యూటీ చేయించగలమని, ప్రతి డ్యూటీ గురించి తెలుసుకోవాలని అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులతో సత్సంబంధాలు కలిగి ఉండి శాంతి భద్రతల రక్షణలో ముందుండాలని సూచించారు. నూతన ఎస్ఐలకు శుభాకాంక్షలు తెలిపారు.



# మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీలు అని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని ఆయన పేర్కొన్నారు. బుధవారం వీణవంక మండలం దేశాయిపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. మాయమాటలతో అధికారం దక్కించుకున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతుందని అన్నారు. హామీలు బందు చేస్తే.... బొంద తప్పదు.... అని హెచ్చరించారు. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం 9 నెలల తర్వాత కేవలం 40 శాతం రుణమాఫీ మాత్రమే అమలు చేసిందని,



ఇది రైతులను చేసిన ఘోర మోసమని ఆయన పేర్కొన్నారు. రైతులకు 15 వేల రూపాయలు ఇవ్వాలన్న హామీ ఇంకా నెరవేరలేదని, ఇది సొంత రైతులపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యమని అన్నారు. కేసీఆర్ హయాంలో నిరాటంకంగా అందిన 24 గంటల ఉచిత విద్యుత్తు ఇప్పుడు ఎందుకు నిలిచిపోతుందో ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం, కళ్యాణ లక్ష్మి వంటి హామీలు పత్రికల్లో మాత్రమే మిగిలిపోయాయని, దళితులకు చెప్పిన దళిత బంధు పథకం కూడా పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు చట్టసభలోనే కాకుండా, ప్రజల మధ్యలోనూ నేను పోరాడతానని కౌశిక్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం పోరాటం మొదలైందని, గడపగడపకు పోరాటం తీసుకెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు నేను వెనక్కి తగ్గను అని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, వీణవంక మండల మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల సాధవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు విజయ భాస్కర్ రెడ్డి, ఎడవెల్లి కొండల్ రెడ్డి, హుజురాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు సంగెం ఐలయ్య, మాజీ జెడ్పిటిసి పడిదం బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువులను బ్లాక్ చేస్తే
## గోదాములపై దాడులు చేసి పేదలకు పంచుతాం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని, ధరల పెరుగుదలను పసిగట్టి నిత్యవసర వస్తువులను బ్లాక్ చేస్తే వ్యాపారుల గోదాములపై సీపీఐ ఆధ్వర్యంలో దాడులు చేసి వాటిని పేదలకు పంచుతామని,ధరల నియంత్రణ కోసం తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారుల,రాజకీయ పార్టీల తో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి డిమాండ్ చేశారు.పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం కరీంనగర్ నగరంలోని అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం నుండి కూరగాయల మార్కెట్, ప్రకాశం గంజి వరకు ధరలు పెరిగిన ఉల్లిగడ్డ,ఎల్లిగడ్డ,నూనె ప్యాకెట్లు తలపై పెట్టుకొని,మెడలో వేసుకొని విన్నూత్ననంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలను పట్టించుకోవడంలేదని,ఆదానీ, అంబానీ,కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా వ్యవహరిస్తున్నాడని, విచ్చలవిడిగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగినా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నాడని, గోదాముల్లో నిల్వ ఉంచి బ్లాక్ మార్కెట్ చేస్తున్నా అధికారులు దాడులు చేయడం లేదని, అక్రమంగా వ్యాపారస్తులు నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెట్ చేసి గోదాముల్లో నిల్వ ఉంచినట్లయితే సీపీఐ ఆధ్వర్యంలో గోదాముల పై దాడులు నిర్వహించి అందులో ఉన్న నిత్యావసర వస్తువులను పేద ప్రజలకు పంచిపెట్టక తప్పదని వెంకటస్వామి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు,కిన్నెర మల్లవ్వ,బీర్ల పద్మ,బోయిని తిరుపతి,పిట్టల సమ్మయ్య, బ్రామండ్లపెల్లి యుగంధర్,కంది రవీందర్ రెడ్డి,బోనగిరి మహేందర్, ఎనగందుల రాజయ్య,నాయకులు చెంచల మురళి, నల్లగొండ శ్రీనివాస్,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, పారునంది రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయవద్దంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగర పాలక సంస్థలో తమ గ్రామాలను విలీనం చేయొద్దంటూ దుర్శెడ్, గోపాలపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు బుధవారం కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను వారి నివాసంలో కలసి వారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే విలీన ప్రక్రియను ఆపాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేక రాస్తానని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలపుర్ మాజీ సర్పంచ్ ఊరడి మల్లారెడ్డి, దుర్షెడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, అరే శ్రీకాంత్, గోనె నర్సయ్య, నేరెళ్ల శ్రీనివాస్, అశోక్, రాజకమల్, కుమార్, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా సందబోయిన రాకేష్ నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాల మహానాడు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సందబోయిన రాకేష్ ను నియమస్తూ జాతీయ అధ్యక్షుడు వీఎల్ రాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ... తనకు ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చడానికి కృషి చేస్తానని రాకేష్ తెలిపారు.

## డీజే సౌండ్ బాక్సుల వితరణ

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల్ మన్నెం పల్లి గ్రామంలో దళిత మహిళ సోదరిమణులకు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూమార్ అదేశం మేరకు డీజే సౌండ్ బాక్సులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కొయ్యల శ్రీనివాస్ గౌడు, బిజెపి మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆడెపు నరసయ్య , బూత్ అధ్యక్షుడు గొల్ల గణేష్, సీనియర్ నాయకులు కందుకూరి ఈశ్వర ,జారి పాల కొమురయ్య, పారునంది దుర్గయ్య ,పార్నంది పోచ మల్లు దళిత సోదరీమణులు పాల్గొన్నారు.

## ట్యాలీ-జీఎస్టీ పై ముగిసిన శిక్షణ

**సూర్య కరీంనగర్ టౌన్**



జిల్లా కేంద్రంలోని వివేకనంద డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టాస్క్ )ఆధ్వర్యంలో ట్యాలీ-జీఎస్టీ పై మూడు రోజులపాటు జరిగిన శిక్షణ బుధవారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో అకౌంటింగ్ యొక్క ఆవశ్యకత ఎనలేనిదని కంప్యూటర్ పరిజ్ఞానంతో ట్యాలీని ఉపయోగించి చేసే ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, అందుకు విద్యార్థులు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కంపెనీ క్రియేషన్ , లెడ్జర్ క్రియేషన్, జిఎస్టి రిపోర్ట్స్ తయారీ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం టాస్క్ టెక్నికల్ ట్రైనర్ రామకృష్ణను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సి.హెచ్.శ్రీనివాస్, టి.పి.ఓ.డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ సలీం, ఏ.సి.ఓ.బి. సంపత్ కుమార్,ఏ.వో బి. శ్రావణ్ కుమార్, బి. రామేశ్వరరావు అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీణవంకలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**సూర్య, వీణవంక**



స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం వీణవంక మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వీణవంక క్లస్టర్ కు సంబంధించిన 13 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య కార్డు, ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీధర్, మండల పంచాయతీ అధికారి సురేందర్, వైద్యాధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం సస్యశ్యామలం చేయడమే ప్రధాన లక్ష్యం

### -చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి నియోజకవర్గంలోని వరదకాలువ ,ఎస్ఆర్ఎస్పి కెనాల్ మధ్యన గల నాన్ కమాండ్ ఏరియాకు నీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పని చేస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇందులో భాగంగా వరదకాలువకు తూములు ఏర్పాటు చేసి ఇక్కడి రైతాంగానికి సాగునీరు అందించేందుకు శుక్రవారం ఉదయం 9 గంటలకు గుమ్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దీని పరిధిలోకి వచ్చే రైతాంగంతో పాటు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది

### - మాజీ మంత్రి, బీజేపీ నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామం లో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి, బీజేపీ నాయకులు పెద్దిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి సాధించాలంటే బీజేపీతోనే సాధ్యమవుతుందని పర్యవేక్షకులు ఇనుగాల పెద్దిరెడ్డి పేర్కొన్నారు.దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని రేణికుంట గ్రామంలో ఆయన పర్యటన చేసారు. బూత్ ల వారిగా జరుగుతున్న సభ్యత్వ నమోదు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యం లోనే కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటికి అందుతున్నాయనేది ప్రజలే చెబుతున్నారని అన్నారు.సభ్యత్వ నమోదు మండల సహ ప్రముఖ్ గడ్డం అరుణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు,జంగ సునీల్ రెడ్డి,గొల్లపల్లి మల్లేశం,కాల్వ శ్రీనివాస్,బండి స్వామి,బీరం కొండాల్ రెడ్డి,ఉప్పులేటి జీవన్, మారం శివ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మన్నెంపల్లిలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని మన్నెంపల్లి గ్రామం లో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మానకొండూర్ ఎం ఎల్ ఏ డాక్టర్ కావ్వంపల్లి సత్యనారాయణ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , మంత్రి వర్గం, మండల అధ్యక్షులు మోరపల్లి రమణ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల ఆదేశాల మేరకు గ్రామంలో లబ్ధిదారులకు కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి, కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు సుదగోని పర్శరాములు గౌడ్, ఎస్ సి సెల్ అధ్యక్షులు పార్నంది కిషన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ జపర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోదార చరణ్,మండల్ ఉపాధ్యక్షులు బుర్ర కనుకయ్య గౌడ్, పొట్ట శ్రీనివాస్ యాదవ్, మండల కార్యదర్శి జేజేల సంపత్, మండల అధికార ప్రతినిధి తాళ్లపల్లి కిరణ్ గౌడ్, నాయకులు పోతూగంటి శ్రీనివాస్, కొయ్యడ సమ్మయ్య గౌడ్, పార్నంది రాజయ్య,దుర్గం శ్రీనివాస్,సుదగోని శ్రీనివాస్ గౌడ్, పార్నంది మల్లేష్, కొయ్యడ చెంద్రయ్య గౌడ్, ఉప్పుల శ్రీనివాస్, బుర్ర నర్సయ్య గౌడ్, తాళ్లపల్లి కొమురయ్య, కామెర కనుకయ్య, మచ్చ కొమురయ్య, సానగొండ నర్సింహా స్వామి,పార్నంది దుర్గయ్య, అనాగోని రాజయ్య గౌడ్, మార్త దశరథం,కాంగ్రెస్ కార్యకర్తలు పాలుగొని సీఎం రిలీఫ్ పాండ్స్ చెక్కులు లబ్ధిదారులకు అంద చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వనికి సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకులకు ధన్యవాదములు తెలియచేయడం జరిగింది.

## పండుగల వేళ రైళ్ల రద్దు సిగ్గుచేటు

**సూర్య, వీణవంక**



గత 9 నెలల కాలం నుండి దక్షిణ మధ్య రైల్వే అధికారులు కాజీపేట - బల్లార్షా సెక్షన్లలో ట్రాక్ మరమ్మతుల పేరుతో మూడవ లైన్ వేస్తున్నామని కాలయాపన చేస్తూ పండుగల వేళా రైళ్లు రద్దు చేయడం వల్ల రైల్వే ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లతో పాటు, ఆర్థిక ఇబ్బందులు, ప్రయాణ అలసటలు ఎదుర్కొంటున్నారని వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు సాహెబ్ హుస్సేన్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండుగలు అయిన బతుకమ్మ, దసరా ముందు రైళ్లను రద్దు చేయడం సిగ్గుచేటని, ఇకనైనా రైల్వే అధికారులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే అధికారులు పండుగల వేళ రైళ్లను రద్దు చేయడం లాంటి తీరును మార్చుకోవాలని సాహెబ్ హుస్సేన్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ కార్యక్రమంలో అన్వర్, రామ్ రెడ్డి, చొక్కారావు లు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

గురువారం 26 సెప్టెంబర్ 2024



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావు

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం జోగన్ పల్లి పైడిమడుగు గ్రామలో కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావు చేతుల మీదుగా మహాలక్ష్మి సిలిండర్ల సబ్సిడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహాలక్ష్మి పథకం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళా సాధికారిక దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించడం కోసం వారికి కాలుష్య రహిత వంట వండుకోవడానికి ఈ పథకంలో ఎంపికైన కుటుంబాలకు వినియోగం ఆధారంగా ఎల్పిజి సిలిండర్ లో పరిమితం చేయబడతాయని లబ్ధిదారులు సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలో నాలుగు రోజుల్లో జమ అవుతుందన్నారు ఒకవేళ జమకాని లబ్ధిదారులు ఉన్నట్లయితే ప్రొసీడింగ్ పత్రాలలో ఉన్న ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి మన ఖాతాకు సబ్సిడీ అమౌంట్ను క్లియర్ చేసుకోవచ్చునన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. అదే విధంగా గ్రామ అభివృద్ధి కోసం సైతం రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కోరుట్ల నియోజక వర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కి జోగన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల వ్యవసాయ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ,ఎ.ఏం.సి డైరెక్టర్ బలవంత రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లిబంద్రి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షుడు సైదు గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు సహదేవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ బద్దం నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం గౌతం రెడ్డి, పోతవేని శేఖర్,ఇంద్రాల హరీష్,బూర్గుల శ్రీహరి, ఇంద్రాల అశోక్,నక్క నర్సయ్య, మురళీధర్ రెడ్డి, ఎల్బుల అంబేద్కర్,ముత్యపు రాజశేఖర్,తేలు శ్రీను,సిద్దే లక్ష్మణ్, కట్కూరి శ్రీధర్,కొమ్ము శ్యామ్ కుమార్,బోయిని రమేష్, సట్టరాజేష్,కొమ్ము శంకర్,సంతోష్,గోపాల్ రెడ్డి,రాజలింగం,రాహుల్ మరియు రేషన్ డీలర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## త్వరలోనే కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తాం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



రేషన్ కార్డులు లేనివారికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుగ్గారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సుమారు 29 లక్షల విలువ గల 28 చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఈ విడతలో చెక్కులు రాని వారికి మరో విడతలో పంపిణీ చేస్తామన్నారు. బుగ్గారం మండలంలో ఇటీవలే ప్రభుత్వ కార్యాలయాల నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని,త్వరలోనే వాటి నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని, ఇటీవల రైతులకు 2 లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. రుణాలు మాఫీ కానీ వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, త్వంలోనే సమస్యను పరిష్కరించి రుణాలు మాఫీ కానీ రైతులకు కూడా రుణమాఫీ చేస్తామని వివరించారు. త్వరలోనే రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని,రేషన్ కార్డుల పైన సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని దానిపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు.

## ఘనంగాప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ వేడుకలు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి కేక్ కట్ చేసి గ్రేడ్ వన్ ఫార్మసిస్ట్ పి.అనూజ్ కు మార్,సీనియర్ ఫార్మసిస్ట్ సి.ఉదయ్ ప్రసాద్, చిరంజీవి, అనురాధ, శైలజ ఫార్మసిస్టులను ఆర్ఎంవో డాక్టర్ వినోద్ కుమార్,డాక్టర్ చైతన్య సుధా గైనకాలజిస్ట్, డాక్టర్ రమేష్, డాక్టర్ రవి కాంత్, డాక్టర్ శ్రీనివాస్, మరియు డాక్టర్ గంగాధర్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడుతూ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టు కీలక వ్యక్తులు, వైద్య ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని తయారీ నుండి వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించుట, వ్యాధిగ్రస్తులకు మంచి మందు లు వినియోగం పట్ల తగు సూచనలు,సలహాలు ఇవ్వడం వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడంలో ఫార్మసిస్ట పాత్ర వెలకట్టలేనిది అని డాక్టర్ వినోద్ కుమార్ ఆర్ ఎం ఓ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస ్పత్రి వివిధ కేడర్ల సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు పట్ల మాదిగల హర్షం

**సూర్య పెగడపల్లి**



ఎస్సీ ఏబిసిడి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పెగడపల్లి మండలం ఎస్సీ మాదిగ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం స్థానిక అంబెడ్కర్ చౌరస్తాలో స్థానిక ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయ స్థానం రాష్టాలు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వర్గీకరణ కోసం ఢిల్లీకి వెళ్లి ప్రభుత్వం తరపున న్యాయవాదిని పెట్టించి వాదనలు వినిపించడంలో ముఖ్య పాత్ర పోషించిన లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీకొండ మహేందర్, శ్రీరాం అంజయ్య, నలువాల వినోద్, దప్పు నర్సయ్య, ఇరుగురాల భూమేశ్వర్, బొమ్మెన దయాకర్, అంజిబాబు, సుంకె దుర్గాప్రసాద్, శనిగరపు ప్రవీణ్, నలువాల తిరుపతి, భూమేశ్వర్, తడగొండ లక్ష్మణ్, వికాస్ ,సుంకె అంజి, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీ షర్టు పంపిణీ

**సూర్య వెల్గటూర్**



మండలంలోని ముత్తునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, కరీంనగర్ రాజరాజేశ్వర, ధర్మారం లయన్స్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో 75 మంది విద్యార్థులకు బుధవారం టీ షర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి పలు పూల మొక్కలు నాటారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు లయన్ వి.శశికళ, సంపతి కుమారి క్లబ్ మహిళా సాధికారత, బోర్డు డైరెక్టర్ వి.బాలకృష్ణారావు ధర్మారం లయన్ క్లబ్ అధ్యక్షుడు రవీం దర్‌శెట్టి, కార్యదర్శి ముజాహిద్, ట్రెజరీ కట్టా రమేష్ లయన్ జడ్‌పిహెచ్‌ఎస్ ముత్తునూరు సిబ్బంది సీనియర్ ఉపాధ్యాయులు సీహెచ్ నర్సింగం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులను ఆసుపత్రిలోని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఆసుపత్రిలో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతున్నట్టు తాము గుర్తించామన్నారు. ప్రభుత్వం స్పందిస్తే ఇలాంటి పొరపాట్లు కూడా జరుగవని తెలిపారు. వారి వెంట మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని 20వ వార్డులో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హయాంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్ ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ నిధులతో నిర్మించబోయే R.O వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ నిధులతో కోరుట్ల పట్టణంలోని 31 వార్డులో గల లైబ్రరీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని మునిసిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాం

**- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. జగి త్యాల పట్టణంలో ప్రభుత్వ పాఠశాలను బుధవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతితో కలిసి పలు ప్రభుత్వ పాఠశాలను సంద ర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విద్యార్థులతో ముచ్చటించి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని పలు సమస్యలను పరిశీలించి పనులు ప్రారంభించారు. విద్యార్థులకు, త్రాగునీటి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, బండ శంకర్, కౌన్సిలర్ దుర్గయ్య, గుగ్గిళ్ల హరీశ్, మాజీ కౌన్సిలర్స్ పులి రాము, ఎలిగేటి నరసయ్య, జిల్లా యూత్ నాయకులు గుండ మధు, మైనారిటీ కమిటీ సదర్ భారీ భాయ్, గంగాధర్, సతీశ్, నరేశ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలి

**- డీ డబ్ల్యూ ఓ నరేష్**

**సూర్య మెట్‌పల్లి**



కిషోర బాలికలు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవాలని. పోషకాహార విలువలపై అంగన్వాడీ సిబ్బం ది వివరించాలని డీడబ్ల్యూ ఓ నరేష్ సూచించారు. పోషణ మాసంలో భాగంగా పట్టణంలోని 4వ అర్బన్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి డి డబ్ల్యూ ఓ నరేష్, స్టేట్ కోఆర్డినేటర్ రాహుల్ సాదు, ఐసిడిఎస్ కోఆర్డినేటర్ రావణ, సిడిపిఓ మణెమ్మ, సూపర్వైజర్ ప్రతిభ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కిషోర బాలికలు రక్త హీనత సమస్యతో బాధపడకుండా ఉండేందుకు బలమైన పోషకాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు కొలిచే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మాదస్తు పద్మ, నజీమా, సుమలత, వనజ, గంగలక్ష్మి, మంగా, రజిత, సుజాత, లావణ్య, సంగీత, చైత్ర, రాజమణి, అన్నపూర్ణ, అనురాధ లు పాల్గొన్నారు.

## తోటి స్నేహితుల ఆర్థిక సాయం

**సూర్య జగిత్యాల**



అనారోగ్యంతో గత కొద్ది కాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాదపడుతున్న తోటి మిత్రుడు బుగ్గారం కు చెందిన బొడ్డు సురేష్‌కి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల 2001- 2002 పదవ తరగతి మిత్రులు బుధవారం రూ 30500 ఆర్థిసహాయం అందించారు. అదేవిధంగా ఇంతకు పూర్వం గోపులపూర్‌లో వితంతువు అయిన తోటి మిత్రురాలుకు 20000 ఆర్థిక సహాయం చేసి ఆదర్శంగా నిలిచారు. వీటితోపాటు విదేశాల్లో ఉంటున్న వారి బంధువులు మరణించిన ఎడల వారు ఇంటికి వచ్చేంతవరకు మృతదేహాన్ని భద్రపరచడానికి ఉపయోగపడే శవపేటికను తీసుకునే ప్రయత్నంలో ఉన్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం రమేష్, గయని శ్రీనివాస్, గాలిపెల్లి సతీష్, నక్క రాజు తదితరులు పాల్గొన్నారు



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఆయా గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూల్ చేయాలి

**- పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య**

**సూర్య మంథని**

మంథని డివిజన్‌లోని ఆయా మండలాల గ్రామ పంచాయతీలలో వంద శాతం పన్ను వసూల్లు పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. బుధవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంథని డిజన్ స్థాయి సమీక్ష సమావేశానికి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని పట్టణంలో రోజువారి సానిటేషన్, ఎలక్షన్ ఎలక్ట్రోల్స్, టాక్స్ కలెక్షన్,కరెంటు బిల్లుల చెల్లింపులు,ట్రేడ్ లైసెన్స్, స్వచ్ఛత హి సేవ, ఎస్ డబ్ల్యు ఎం షెడ్ కంపోస్ట్ ప్రిపరేషన్, ఎల్.ఆర్. ఎస్ దరఖాస్తులు, సర్వే తదితర అంశాలపై




సమీక్ష సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 24 చివరి మాసం వరకు ఇంటి పన్నులు వసూలు ఆయా గ్రామపంచాయతీలో 100% పూర్తి చేయా లని ఆదేశించారు. ప్రతిరోజు ఆయా గ్రామ పంచాయతీలలోని చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి, కంపోస్టు ఎరువును తయారు చేయవలసిందిగా ఆదేశించారు. అలాగే ఎల్ఆం ఎస్ దరఖాస్తులను సంబంధిత యాప్ ద్వారా సర్వే నిర్వహించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కరెంటు బిల్లులు, ఆయా గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బంది వేతనాలు సకాలంలో చెల్లింపులు చేయాలన్నారు. ఈ విషయంపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధితలపై తగు చర్యలు తీసుకోబడనని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంథని డిఎల్పిఓ సతీష్,మంథని ఎంపీడీవో పూర్ణ చందర్ వు, మంథని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాఘవులు,మంథని డివిజన్ ఎంపీఓ స్, పెద్దపల్లి ఎస్ బి ఎం కోఆర్డినేటర్ రేణుక,మంథని పంచాయతీ అధికారి బేరి కిరణ్,ముత్తారం మండల పంచాయతీ అధికారి ఉమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలి

**సూర్య ఓదెల**

ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు భారీగా తరలి రావాలని ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో చేతుల మీదుగా ఉద్యమకారుల పోస్టర్‌ను ఆవిష్కరించి, ఉద్యమకారుల చరిత్ర పుస్తకాన్ని ఎమ్మార్వో కు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు తొలి, మలి దశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికీ వర్తింపజేయాలని, ఎన్నికల మేనిఫెస్టో లో ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి భూమి, పెన్షన్ ఇస్తామని ఉద్యమకారులకు సంక్షేమానికి కట్టుబడి ఉంటామని చెప్పడం చాలా సంతోషించాల్సిన విషయం అని, ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఒక కమిటీ వేసి ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వేలమంది ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి చాలా కృషి చేశారని గుర్తు చేశారు. ఈ నెల 27న శుక్రవారం రోజు హైదరాబాదులోని హరిహర కళాభవన్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఘన సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కందుల సదాశివ, తీర్థాల కుమారస్వామి, నల్ల లక్ష్మణ్, పలకల కరుణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి,ఉప్పుల సదయ్య, తోట రాజ కొమురయ్య, కర్ర శివారెడ్డి, సమ్మయ్య, రాయమల్లు,మల్లారెడ్డి ,గగులోతు పర్శి నాయక్, రాచర్ల కుమార్, మల్లేష్ పాల్గొన్నారు.

## తాహసిల్దార్ వకీల్‌ను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ చదువు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల తహసీల్దార్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఎండి వకీల్‌ను, మొన్నటి వరకు ఇన్చార్జి తాహసిల్దారుగా బాధ్యతలు నిర్వర్తించిన డిటి గర్రెపల్లి శంకర్ లను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శ్రీరాంపూర్ సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. తహసిల్దార్, డిటి లను సన్మానించిన వారిలో సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచందర్ రెడ్డి వెంట వైస్ చైర్మన్ కామిడి సంధ్య వెంకట్ రెడ్డి, డైరెక్టర్ గజానవేన సదయ్య, సీఈఓ కోలేటి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మాదాసు సతీష్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా అంకంపల్లి మాజీ సర్పంచ్ ఆకుల చిరంజీవి తహసిల్దార్ ఎండి వకీల్ ను మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

## వెంకటేశంపై చర్యలు తీసుకోవాలి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం పెద్ద బొంకూర్ మాజీ ఎంపీటీసీ భర్త మిట్టపల్లి వేంకటేశంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహనీయుల ఆశయ సాధన సమితి అధ్యక్షులు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కారుపాకల సంపత్ కుమార్, ఏరుకొండ రమేష్‌లకు కల్వల శంకర్ భూమి ఆక్రమనతో సంబంధం లేదన్నారు. మిట్టపల్లి వెంకటేశం దురుద్దేశంతో రెండు వర్గాల మధ్య చిచ్చు పెడుతూ బీసీలపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. వెంకటేశం మానసికంగా వేధిస్తున్నాడని సంపత్ కుమార్, రమేష్ తమను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో అంబాల నరేష్, కారుపాకల సంపత్, ఏరుకొండ రమేష్ పాల్గొన్నారు.

## పంటలను ఆశిస్తున్న తెగుళ్లు

**- మండల వ్యవసాయాధికారి అలివేణి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



వాతావరణ మార్పులతో పంటలను ఆశిస్తున్న తెగుళ్లు, చీడపీడల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి అలివేణి అన్నారు. పెద్దపల్లి మండలంలో క్లస్టర్ వారీగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో కలిసి వరి పంట పంట పొలాలను సందర్శించి వరిలో ఎండాకు తెగులుకు నివారణ కోసం సూచనలు అందించారు. యూరియాను మోతాదుకు మించి వాడకూడదని, ఎండాకు తెగులు సోకిన పొలాలకు కాపర్ హైడ్రాక్సి క్లోరైడ్ 400గ్రాములు ఒక ఎకరానికి ప్లాంటమైసిన్ లేదా స్ట్రెప్ట్ మైసిన్ సల్ఫేట్ 60 గ్రాములు స్ప్రే చేసినట్లయితే బ్యాక్టీరియా లీఫ్ బ్లైట్ లేదా వరిలో ఎండాకు తెగులు విజయవంతంగా నివారించుకోవచ్చు అని అన్నారు. ఆమె వెంట వ్యవసాయ విస్తీర్ణాధికారులు, సువర్చల, శిరీష, కల్పన రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు కోసం డిపిఓ కు వినతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లిని ప్రత్యేక గ్రామపంచాయతీ గా ఏర్పాటు చేయాలని ఊషన్నపల్లి గ్రామస్తులతో కలిసి కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ డిపిఓ వీర బుచ్చయ్య ను శాలువాతో సత్కరించి, అనంతరం వినతి పత్రం అందజేశారు. ఊషన్నపల్లి గ్రామస్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి, ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని అదే విధంగా డిపిఓ వీర బుచ్చయ్యకు వినతి పత్రం అందజేసినట్లు సారయ్య గౌడ్ తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ముస్కు మధుకర్, ఆవుల రామన్న, అనుముల రాజిరెడ్డి, నోముల కిరణ్, ఆవులసాయి, పెండ్లి విజేందర్ తదితరులున్నారు.

## అధిక ఉష్ణోగ్రతతో వరిలో తెగుళ్లు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఉష్ణోగ్రతలు అధికం కావడంతో వరి పంటలో తెగుళ్లు సోకుతున్నాయని కాల్వ శ్రీరాంపూర్ ఏవో నాగార్జున అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన నక్కల కొమురయ్యతో పాటు పలువురి రైతుల వరి పంటను మండల వ్యవసాయ అధికారి నాగార్జున పరిశీలించారు. పరిశీలనలో భాగంగా వరికి అకు ఎండు తెగులు (బాక్టీరియా లీఫ్ బ్లైట్ BLB) గమనించటం జరిగిందని తెలిపారు. రైతులు ఒక ఎకరానికి 100 గ్రాములు ప్లాంటో మైసిన్ పిచికారి చేయాలని మరియు పాము పొడ తెగులు కు ఎకరానికి 400 ml హెక్సాకెనజోల్ పిచికారి చేయాలన్నారు. ఒకవేళ తెగులు అధిక మోతాదులో ఉంటే ఎకరానికి 1000 ml హెక్సాకెనజోల్ ఇసుక లో కలిపి చల్లాలని లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ పిచికారి చేయాలని, అదేవిధంగా నల్లి నివారణకు పెన్ పైరోక్సిమేట్ ను ఎకరానికి 350 ml చొప్పున పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

## మండల విద్యాధికారిగా సిరి మల్ల మహేష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారిగా సిరిమల మహేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ మండలాలలో మండల నోడల్ ఆఫీస ర్లుగా పనిచేసిన జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులను మండల విద్యాధికా రులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ ఉత్తర్వుల ప్రకారం శ్రీరాంపూర్ మండలం నూతన ఎంఈఓ గా జెడ్ పి హెచ్ ఎస్ కూనారంలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సిరిమల్లె మహేష్ బుధవారం శ్రీరాంపూర్ మండలం విద్యాధికారిగా శ్రీరాంపూర్ మండల విద్య వనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంఈఓ సిరిమల్లె మహేష్ ను ఎమ్మార్సీ సిబ్బంది రమేష్. సుంకరి రమేష్ సిఆర్పిలు చందర్ వీరయ్య, కుమార్, చంద్రకళ మెసెంజర్ సంపత్ శాలువాతో సత్కరించారు.

## ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎర్ర రమేష్

**సూర్య ఓదెల**

మండల విద్యా అధికారిగా ఎర్ర రమేష్ బుధవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమేష్ ను పి ఆర్ టి యు టి ఎస్ ఓదెల మండల శాఖ పక్షాన ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, విధి నిర్వహణలో భాగంగా ప్రతి రోజు పాఠశాలలను పర్యవేక్షిస్తానని ఆయన అన్నారు . కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి లు %జు% వెంకట్ రెడ్డి ,ఎండి రజాక్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గైని రమేష్, ఉపాధ్యక్షులు భద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసుదాసు, శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు , ఎమ్మార్సీ లు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు ఎదులాపూర్ వాసి ఎంపిక

**- హర్షవ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎదులాపూర్ గ్రామానికి చెందిన బాల్త సాహిత్ కుమార్ ఎంపికయ్యాడు. బాల్త సాహిత్ కుమార్ హైదరాబాదులో డిగ్రీ చదువుతూ క్రికెట్ ఆటల్లో మక్కువతో రాణిస్తున్నాడు. గతంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన క్రికెట్ పోటీల్లో పాల్గొని సాహిత్ కుమార్ ప్రతిభ కనబరిచాడు. కాగా సాహిత్ కుమార్ ప్రతిభను గుర్తించిన ఎం ఎస్ సి క్రికెట్ అకాడమీ హైదరాబాదు వారు అండర్ 19 విభాగంలో శ్రీలంకలోని కొలంబోలో జరగనున్న ఇంటర్నేషనల్ క్రికెట్ పోటీలకు ఎంపిక చేసింది. అక్టోబర్ లో 20 నుంచి 29 వరకు జరగనున్న క్రికెట్ పోటీల్లో సాహిత్ కుమార్ పాల్గొననున్నారు. దాతలు ముందుకు వచ్చి గ్రామీణ ప్రాంత క్రీడాకారునికి తోచిన ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు. ఆర్థిక సహాయం అందించే దాతలు



సాహిత్ కుమార్‌తో సెల్ నెంబర్ 9959576136లో సంప్రదించాలని ఆయన కోరుతున్నారు. సాహిత్ కుమార్ అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికైన సందర్భంగా మండల ప్రజలు హర్షం వ్యక్తం సాహిత్ కుమార్‌కు అభినందనలు తెలుపుతున్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగిద్దాం

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**

భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల నాయకులకు, కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి శుభాకాంక్షలను బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పూర్వపక్షమైన భారతీయ జన సంఘం స్థాపన సమయంలో వ్యవస్థాపకులైన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అభ్యర్థన మేరకు ఆర్ఎస్ఎస్ రెండవ సర్సంగజాలక్ అయిన శ్రీ గురూజీ ఆర్ఎస్ఎస్ లో పూర్తి సమయం ప్రచారకర్తగ పనిచేస్తున్న పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయని జన సంఘం సిద్ధాంతకర్తగా నియమించారన్నారు .పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ తనకున్న మేధాశక్తితో భారతీయ జన సంఘం కు దశ దిశను రూపొందించి ఏకాత్మక మానవతావాదము అనే సిద్ధాంతమును



రూపొందించినాడని, దీని ఆధారంగానే ఇప్పుడు మన భారతీయ జనతా పార్టీ కూడా నడుచుకుంటుందన్నారు . మన పార్టీలో ప్రతీ కార్యకర్తకు దేశభక్తి, జాతీయ భావాలు కలిగి ఉండాలని, మనందరికీ నేషన్ ఫస్ట్, పార్టీ సెకండ్, పర్సన్ లాస్ట్ అనే అద్భుతమైన సూక్తిని బోధించిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని, అంతేకాకుండా భారతదేశంలోని పేదలలో అతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని మనకు మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని కొనియాడారు. కావున మనమందరం వారు సూచించిన మార్గములో ప్రయాణించి భారతదేశమును విశ్వగురు స్థానములో నిలబెట్టడానికి మనమందరము క్రమశిక్షణతో, నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేద్దామని అన్నారు. ఇది జరగాలంటే మన బూత్ కమిటీలను పటిష్టం చేసుకుని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలోను, పార్లమెంటుకు జరిగే ఎన్నికలలో మన సత్తాను చాటాలన్నారు . ఈ కార్యక్రమంలో నరసింహ రాజు,మాడ గౌతమ్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఉప్పర రమేశ్,మట్ట పవన్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, కంకణాల సురేందర్ రెడ్డి, తడిగోప్పుల రమేష్, కొత్త శ్రీనివాస్, చదువు సాయిరెడ్డి, స్వామి దాసు, రాజన్న, నల్లగొండ వినయ్, కమ్మగని అజయ్, కంథాల రాజేందర్, గుడికందుల శ్రీనివాస్, గురుకుంట్ల అనిల్, మురహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**

హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు ఏవైనా సమస్యలు వచ్చినప్పుడూ తాను ఎప్పుడు అండగా ఉంటానని, వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఆయన అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొన్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులున్న నేరుగా నన్ను సంప్రదించండని, నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సంక్షేమం కోసం అందుబాటులో ఉండటం నా బాధ్యత



అని ఆయన పేర్కొన్నారు. వీణవంక, హుజురాబాద్ మండలాల్లో వివిధ గ్రామాలకు స్వయంగా వెళ్లి మొత్తం 18 లక్షల రూపాయల విలువైన 78 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. వీణవంక మండలంలో 42 చెక్కులు అందజేశానని, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి ఆరోగ్యశ్రీ పథకం కింద మెరుగైన వైద్య సేవలను అందించడానికి కృషి చేస్తానని, అలాగే బాధితులకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా వారి భరోసా పటిష్టం చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి రాణి సురేందర్ రెడ్డి, వీణవంక మండల మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల సాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, హుజురాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య, మాజీ జెడ్పిటిసి బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం పై ఆర్యవైశ్య సంఘం నిరసన

**సూర్య, చొప్పదండి**

తెలుగు విశ్వవిద్యాలయం కు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు ను తొలగించాలని తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ లో తీర్మానం చేయడం పై చొప్పదండి ఆర్యవైశ్య సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సంఘం నాయకులు బుధవారం తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు విశ్వవిద్యాలయం కు పొట్టి శ్రీరాములు పేరు ను మార్చి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం గా మారుస్తూ తీర్మానం చేయడం సరైన నిర్ణయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికి చెందినవారు కాదని గుర్తించాలన్నారు. ఆయన దేశంలో గర్వించదగ్గ నాయకుడు అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని గాంధీజీ ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కొరకు 58 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడు అయ్యాడని కొనియాడారు.అలాంటి మహానాయకుడు పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరు పెట్టారని కానీ ఇప్పుడు ఆ మహనీయుని పేరు మార్చడం సరికాదన్నారు. ఏదైనా కొత్త ప్రాజెక్టుకు సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.



# వడ్రంగి పనుల కిట్ అందజేత

**సూర్య, హుజురాబాద్**



పీఎం విశ్వకర్మ యోజనలో ఎంపికైన వడ్రంగి పనిముట్ల కిట్ ను లబ్ధిదారుడు రావుల వేణు కు బుధవారం హుజురాబాద్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు , బింగి కరుణాకర్, అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు తిప్పబత్తిని రాజు, కో ఆర్డినేటర్ కొలిపాక శ్రీనివాస్, కో– కో ఆర్డినేటర్ నరాల రాజశేకర్, బూత్ అధ్యక్షులు మునిగంటి నాగరాజు, దేవేంద్ర, ఐత సందీప్, రమణ రెడ్డి, సాయికృష్ణ, అజార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ నాయకులతో తాసిల్దార్ బత్తుల భాస్కర్ సమీక్ష సమావేశం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బత్తుల భాస్కర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ఓటర్ జాబితాలను విడుదల చేస్తుందని తెలిపారు. అన్ని పార్టీల నాయకులు ఆ ఓటర్ వార్డ్ లిస్టులను పరిశీలించి ఓటు తొలగింపు ఉంటే గ్రామంలో బిఎల్ఓ లకు తెలియజేయాలన్నారు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, సిపిఎం పార్టీ నుంచి జిల్లా నాయకులు వెల్మరెడ్డి రాజిరెడ్డి,చక్రపాణి, బిజెపి నుంచి బొజ్జ సాయి, వారితో పాటు కార్యాలయ సిబ్బంది నాయాబ్ తాసిల్దార్ బండి రమేష్ బాబు,సీనియర్ అసిస్టెంట్ ప్రీతి, ఇలియాస్, పాల్గొన్నారు.

# రేషన్ దుకాణం స్థానికునికి కేటాయించాలి

## - బొల్గం నాగరాజు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రేషన్ దుకాణాల కేటాయింపులో చిన్న బోనాలకు అన్యాయం జరిగిందని ఆవార్డు ప్రజలు మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుండగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పదో వార్డు చిన్న బోనాలకు రేషన్ దుకాణం కేటాయింపు ప్రక్రియ జరిగింది.ఈ ప్రక్రియలో చిన్న బోనాల చెందిన ఇద్దరు వ్యక్తులు దరఖాస్తు చేసుకోగా వారిద్దరికీ కాకుండా ఇతర ప్రాంతానికి చెందిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నాయకునికి కేటాయించి మా వార్డుకు అన్యాయం చేశారంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు.రేషన్ దుకాణాల కేటాయింపు లో అవకతవకలు జరిగాయని వెంటనే అధికారులు స్పందించి రేషన్ దుకాణాల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి చిన్న బోనాల గ్రామానికి కేటాయించిన దుకాణాన్ని స్థానిక వ్యక్తికి ఇవ్వాలని ఆవార్డ్ కౌన్సిలర్ బొల్గం నాగరాజు డిమాండ్ చేశారు.

# కొదురుపాక పాఠశాల నిర్మాణానికి సిఎస్ఆర్ నిధులు..

## - కేటీఆర్ సొంత నిధులు కాదు - మాజీ ఎంపీపీ వేణుగోపాల్..

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం కొదురుపాక ప్రాథమిక పాఠశాల సిఎస్ఆర్ నిధుల నుండి ఖర్చుపెట్టి నిర్మించిన పాఠశాలను మాజీ మంత్రి కేటీఆర్ సొంత ఖర్చుతో స్కూలు కట్టించినానని ఎలా గొప్పలు చెప్పుకుంటుండని మాజీ ఎంపీపీ పర్ల పెల్లి వేణుగోపాల్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి బోయినపల్లి మండలానికి రూపాయి నిధులు పెట్టలేదు . బోయినపల్లి మండలం కేసీఆర్ అత్తగారు ,సంతోష్ కుమార్ సొంత మండలము గొప్పలు చెప్పడం తప్ప మండల అభివృద్ధిలో వెనుక పడటానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. కేటీఆర్ సొంత నిధులతో నిర్మిస్తున్నాని ఎలా చెప్పుకుంటారని ఇప్పటికైనా నిజాలు మాట్లాడాలని మాజీ ఎంపీపీ వేణుగోపాల్ అన్నారు.

# ప్రజల వద్ద కే ప్రజాపాలన

## - డిసిసి అధికార ప్రతినిధి కోల ప్రభాకర్

**సూర్య కొత్తపల్లి/ గంగాధర**



మల్లాపూర్ గ్రామానికి చెందిన గంధ్ర కమలాకర్ రావు కు సీ ఏం ఆర్ ఎఫ్ చెక్కును వారి ఇంటి వద్దకే వెళ్ళి డిసిసి అధికార ప్రతినిధి కోల ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి కోల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజల వద్దకు వెళ్లి వివిధ సమస్యలను తెలుసుకుంటూ అనేక రకాలుగా వారి అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నమని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రతి లబ్ధిదారుడి ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తున్నమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకులకు ,కార్యకర్తలకు ప్రజల వద్దకే వెళ్లి పనులు చేయాలని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని సమస్యలను పరిష్కరించాలని పిలుపునిచ్చారు.

# చోరి అయిన ఫోన్ తిరిగి అప్పగించిన చొప్పదండి పోలీస్

**4సూర్య, చొప్పదండి**

ఒక వ్యక్తి మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా సాంకేతిక పరిజ్ఞానంతో కేవలం 10 రోజుల్లో ఆ మొబైల్ ఫోన్ను పట్టుకొని చొప్పదండి పోలీస్ లు సంబంధిత వ్యక్తికి అప్పగించారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం చొప్పదండి కి చెందిన కృష్ణయ్య అనే వ్యక్తి తన సాంసంగ్ ఫోన్ 16వేలు విలువ గలది ఈ నెల 15న పోగొట్టుకున్నాడు.అయితే తన ఫోన్ అపహరణకు గురైందని కృష్ణయ్య పోలీస్ లకు ఫిర్యాదు చేయగా వెంటనే దర్యాప్తు ప్రారంభించిన ఎస్ ఐ ఫోన్ ని సిఈఐఆర్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా కేవలం పది రోజుల్లోనే ఫోన్ ట్రేస్ చేయడం జరిగిందని తెలిపారు.ట్రేస్ చేసిన ఫోన్ ను బాధితుడికి బుధవారం అప్పగించడం జరిగిందని తెలిపారు.

# 27న హైదరాబాద్ జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయండి

## - రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కాపల్లి పూజ

**సూర్య కరీంనగర్ టౌన్**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 27 న హైదరాబాదులో జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాలని ఉమెన్స్ కాలేజ్ లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గర్ల్స్ కన్వీనర్ మక్కా పల్లి పూజ మాట్లాడుతూ దాదాపు నాలుగో సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అదేవిధంగా ఈనెల 27న హైదరాబాదులో జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను మేధావులను కోరడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు మానస ,సారిక, అంజలి ,లావణ్య శృతి , తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను సందర్శించిన జిల్లా ఏరువాక శాస్త్రవేత్త



**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలంలోని తడగొండ గ్రామం లోని రైతులు సాగు చేస్తున్న పంట పొలాలను జిల్లా ఏరువాక కేంద్రము శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి,వ్యవసాయ అధి కారి ప్రణిత సందర్శించారు. వరిలో బ్యాక్టీరి యా ఎండాకు తెగులు గమనించడం జరిగింది. ఈ తెగుల నివారణకు, చ.మీ.కు 5 శాతం ఆశించిన మొక్కలు లేదా తెగులు 5 శాతం కంటే ఎక్కువైతే నత్రజని వేయడం తాత్కాలికంగా నిలుపు చేయాలి.తెగులు ఆశించిన పొలంలోని నీటిని ఒకటి రెండుసార్లు పూర్తిగా బయటికి మురుగు నీటి కాలువల ద్వారా పంపాలి.తెగులు వ్యాప్తిని అరికట్టుటకు శిలీంద్ర నాశినితో పాటుగ అగ్రి మైసిన్ 0.4గ్రా లేదా ప్లాంటమైసిన్ లేదా పాషామైసిన్ 0.2గ్రా 5-7 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి పోటాష్ ఎరువులను సూచించిన మేరకు వాడాలి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు సుడిదోమ , దోమ పోటు వచ్చే అవకాశాలు ఉన్నాయి.సుడిదోమ యొక్క చిన్న పెద్ద పురుగులు మొక్కల మొదళ్ళలో నివాసం ఏర్పరచుకుని రసాన్ని పిలుస్తు ఉంటాయి. ఈ పురుగుల ఉధృతి అధిక మైనప్పుడు ఆకులు ముందు నారింజ పసుపు రంగులోకి ఆ తర్వాత గోధుమ రంగులోకి మారి తర్వాత ఎండిపోతాయి. చివరకు దుబ్బు ఎండ పోయి చనిపోతుంది. దీని నివారణకు కాలిబాటలతో పాటుగా సిఫార్సు చేసిన నత్రజనిని కంటె ఎక్కువగా వేయవద్దు. పొలాన్ని అడపా దడపా ఆరబెడుతూ బ్యుప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ ం ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5 గ్రాము లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళ వద్ద పిచికారి చేయాలి. పిల్ల మరియు పెద్ద పురుగులు కలిపి దుబ్బుకి 20-25 దోమలు ఉన్న దశలో డైనోటెఫ్యూరాన్ 0.4గ్రా. లేదా పైమెట్రోజైన్ 0.6 గ్రాములు. లేదా ట్రైఫ్లూమెజోఫెరిమ్ 0.47 మి.లీ. లేదా ఎథిప్రోల్ం ఇమిడాక్లోప్రిడ్ 0.25గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే పత్తి పంటలో మెగ్నీషియం దాతు లోపం, రసం పీల్చు పురుగులు లద్దె పురుగుల ఉధృతిని గమనించడం జరిగింది. రసం పీల్చు పురుగుల నివారణకు అసిటామిప్రిడ్ 0.2 గ్రాములు లేదా ఇమిడాక్లోరోప్రిడ్ 0.3మి.లి మందుని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. లద్దె పురుగుల నివారణకు ఎకరానికి ఎమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు లేదా ప్రొఫినోఫాస్ 400 మి.లీ. పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, రైతులు, వ్యవసాయ విద్యార్థులు లయ, మేఘన , మల్లీశ్వరి, అఖిల,కే.శిరీష పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నా



**సూర్య సిరిసిల్ల టౌన్**

మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలను అందించాలని,ప్రమాద బీమా సౌకర్యం కల్పించి స్థానికంగా ఉన్నటువంటి పిఆర్సి, పీఎఫ్,ఈఎస్ఐ తదితర పెండింగ్ సమస్యలను తీర్చాలన్నారు. పట్టణాలను పచ్చదనంగా, పరిశుభ్రంగా ఉంచడం,ఎండ వాన చలిలో అనునిత్యం పనిచేస్తూ సేవలందిస్తున్న మునిసిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మున్సిపల్ అధికారులకు, పాలక వర్గానికి కార్మికులతో పని చేయించుకోవడంపై ఉన్న శ్రద్ధ వారి సమస్యలను పరిష్కరించడంపై ఎందుకు చూపించడం లేదని మండిపడ్డారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతతో మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ మున్సిపాలిటీలలో స్థానిక సమస్యలపై వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ సమక్షంలో మున్సిపల్ అధికారులు,యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు.లేకుంటే అక్టోబర్ 8వ తేదీన చలో హైదరాబాద్ మున్సిపల్ డైరెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,అన్నల్దాస్ గణేష్,నక్క దేవదాస్, సందుపట్ల పోచమల్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కాసారపు శంకర్, దొబ్బల లచ్చయ్య, బత్తుల దేవరాజు, ఉమ, శంకరవ్వ,లక్ష్మీ,రవి,నరేష్ పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల గీతానగర్ స్కూల్ ప్రహరీ గోడను ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభం నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.సకాలంలో ఫైర్ సిబ్బంది వచ్చి మంటల్ని అదుపు చేశారు.దీంతో పెను ప్రమాదం తప్పింది.సిరిసిల్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా గల గీతా నగర్ బాలికల హైస్కూల్ ప్రహరీ గోడను అనుకొని ఉన్న విద్యుత్ స్తంభం నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సకాలంలో ఎస్ఐ మల్లేశం స్పందించి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఫైర్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటల్ని అదుపు చేశారు.కరెంటు స్తంభానికి కట్టి ఉన్న మీటర్ బాక్స్,ఇంటర్ నెట్ కు సంబంధించిన వైర్ల నుండి షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి.స్కూల్ ప్రక్కనే మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు.మంటల్ని అదుపు చేయడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## పర్షరాములు కుటుంబాన్ని పరామర్శించిన పార్లమెంట్ కో కన్వీనర్ చక్రధర్ రెడ్డి



**సూర్య ముస్తాబాద్**

పోతుగల్ గ్రామానికి చెందిన టీజేఏసీ చైర్మన్ పర్షరాములు గౌడ్ ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు కో కన్వీనర్ చక్రధర్ రెడ్డి అతని కుటుంబాన్ని బుధవారం రోజున పరామర్శించారు.

## సిరిసిల్ల ఏఎంసీ చైర్మన్‌ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లా ఏఎంసి ఛైర్మెన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డిలను కాంగ్రేస్ పార్టీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ జె ఆధ్వర్యంలో శుభాకా ంక్షలు తెలిపారు.వారిని శాలువ,పూల బొకేతో సన్మానించారు.ఈ కార్యక్ర మంలో ఏఎంసి వైస్ చైర్మెన్ నేరెళ్ల నర్సింగం,డైరెక్టర్‌లు పొన్నాల పర్శరా ము, ఆరేపల్లి బాలు,మాజీ ఎంపీటీసీ బైరినేని రాము,కాంగ్రేస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, చెన్నమేనేని ప్రశాంత్, కొత్త రవి,మీరాల శ్రీనివాస్,మనోజ్,విక్కీ పాల్గొన్నారు.

## సాన్వీ ఏజెన్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

**సూర్య బోయినపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎస్పీ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలను భర్తీ చేసేందుకు "సాన్వీ ఏజెన్సీ" నోటిఫికేషన్‌ను ఈనెల 23 న (సోమవారం) విడుదల చేస్తూ ఈనెల 24 (మంగళవారం)వరకు మాత్రమే సమయం ఇస్తూ ఉద్యోగాల ప్రకటన విడుదల చేయడం విడ్డూరంగా ఉందని, ఏ ప్రాతిపదికన "సాన్వీ ఏజెన్సీ" నియమించబడ్డారని, సరైన అవగాహన లేకుండా కేవలం 24 గంటల్లోనే ఉద్యోగ దరఖాస్తులు స్వీకరించి, అడ్డదారిలో ఉద్యోగాల భర్తీ చేయాలని చూస్తున్నారని, తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్పందించి ఈ నోటిఫికేషన్ ను నిలిపివేయాలని జిల్లాలోని పలువురు నిరుద్యోగ యువత కోరుతున్నారు.

## కొలువు దీరిన మార్కెట్ కమిటీ పాలకవర్గం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి ఏఎంసి పాలక వర్గం బుధవారం కోలువు దీరింది. చైర్మన్‌గా బోయినపల్లికి చెందిన బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్‌గా దేశయిపల్లికి చెందిన నిమ్మ వినోద్ రెడ్డి డైరెక్టర్లుగా అనుముల హరికృష్ణ,మమ్మద్ యూసఫ్, బాలగోని వెంకటేశ్వర్లు, అద్దంకి రమేష్, గుడి రాజశేఖర్ రెడ్డి,గంగిపల్లి లచ్చయ్య, నీరటి ప్రదీప్, కల్లేపల్లి సతీష్, మెరుపుల మహేష్, రోమాల అజయ్, ఏనుగుల కనకయ్య, జక్కని సందీప్‌తో పాటు బోయినపల్లి సహకార పరపతి సంఘం చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు బోయినపల్లి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌లు జయశీల ఉండగా మార్కెట్ కమిటీ కార్యదర్శి రమణ వీరికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరి ంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ తుమ్మల నాగేశ్వర్ రావు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లతో పాటు బోయినపల్లి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉయ్యాల శ్రీనివాస్, మహమ్మద్ హుస్సేన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా సంటి గంగారం బాధ్యతలు స్వీకరణ



**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల విద్యాధి కారిగా నియమితులైన లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులైన నర్మాల గ్రామానికి చెందిన సంటి గంగారాం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండల విద్యాధి కారిగా బాధ్యతలు చేపట్టడంతో బుధవారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మండలంలోని ఉన్న ఉపాధ్యాయులు ఎంఈఓను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండల విద్యాధికారిగా నన్ను నియమించినందుకు చాలా సంతోషకరమని మండలంలోని ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులు విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన భోజనం ఉపాధ్యాయుల సమయపాలన పై దృష్టి సాధించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏ సమస్యలు ఉన్న సకాలంలో పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేకూరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు మల్లికార్జున్ శ్రీకాంత్ ఏం కే స్వామి మండల వనరుల కేంద్రం బృందం అబ్దుల్ ఖయ్యూమ్ దస్తగిరి రాజు వెంకటేశం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మహా గర్జనను జయప్రదం చేయండి




**సూర్య గంభీరావుపేట**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలో ఈ నెల 27న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద హలో విద్యార్థి-చలో విద్యార్థి మహా గర్జనను జయప్రదం చేయాలని పోస్టర్‌ను ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా 8225 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.బకాయిలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందని అదేవిధంగా అద్దె భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అరకోర వసతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అద్దె భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి, పెరిన ధరలకు అనుగుణంగా కాస్మోటింగ్ చార్జీలు పెంచాలి. యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ నియమించాలని ఈనెల 27వ విద్యార్థి మహా గర్జన ఇందిరా పార్క్ వద్ద ఉంటుందని కావున విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్, అవినీతి అధికారుల కుమ్మక్కు పై విచారణ చేపట్టాలి

## - అసంపూర్తిగా వదిలివేసిన పనులను వెంటనే చేయాలి - కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సిఎంఎ పనులలో అవినీతికి పాల్పడ్డ ఎస్సారార్ కన్ స్ట్రక్షన్ కాంట్రాక్టర్, కరీంనగర్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల పై విచారణ జరుపలని అసంపూర్తిగా వదిలివేసిన పనులను వెంటనే చేయాలని కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ డిమాండ్ చేసినారు.కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదరు కాంట్రాక్టర్ తో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కయ్యారు.చేయని పనులను చేసినట్లు గా 76 కోట్లు రికార్డు చేసుకున్నారు అని అన్నారు.అవినీతి పై ప్రశ్నిస్తే మా పై భౌతిక దాడులు, అక్రమ కేసులు, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.తాటాకు చప్పుళ్ళకు భయపడే ప్రసక్తే లేదు... కరీంనగర్ ప్రజల శ్రేయస్సు కోసం ఎంత కైనా ప్రదుతాం. ఎంత దూరమైనా పోరాడుతాను... ప్రజలకు న్యాయం జరుగడం కోసం అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తాం అని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కరీంనగర్



లోని 60 డివిజన్లలో 143 కోట్ల సిఎం అస్యూరెన్స్ నిధులతో టెండర్లు జరిగాయి.పనులు దక్కించుకున్న రాజరాజేశ్వర కన్ స్ట్రక్షన్ వాళ్ళు 2023 జులై ఆగష్టులో పనులు మొదలు పెట్టారు.డిసెంబర్ లో ప్రభుత్వం మారగానే... పనులు ఆపేశారు.కొన్ని డివిజన్లలో మాత్రమే పనులు చేసిన కాంట్రాక్టర్... కొన్ని డివిజన్లలో రోడ్లు... మోరీలు తవ్వి అలాగే వదిలిపెట్టారు అని అన్నారు.అసంపూర్తి పనులను పక్కన బెట్టి... 76 కోట్ల రూపాయల పనులు పూర్తి చేసినట్లు బిల్లు రికార్డు చేసినట్లు మా దృష్టికి వచ్చింది .పనులు చేయకుండా ఇంజనీరింగ్ అధికారులు 76 కోట్లు ఎలా రికార్డు చేశారో... సమగ్ర విచారణ జరిపించాలి అని అన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు చొరవ తీసుకోవడం లేదు.9 నెలలుగా ప్రజలు ఇబ్బందులు పడతుంది మీకు కనిపించడం లేదా..అని ప్రశ్నించారు.దీనిపై డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణిహరిశంకర్ కలెక్టర్... సిఎస్... సిడిఎంఎ... ఈఎన్సీ... సిఎంలకు, కేంద్ర మంత్రికి, రాష్ట్ర మంత్రికి ఫిర్యాదు చేశారు.అవినీతి అధికారుల పై చర్యలు తీసుకునే వరకు ప్రజల పక్షాన పోరాడుతాం..ప్రజలకు న్యాయం జరగడం కోసం అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తాం అని అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యూత్ నగర ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి గౌడ్, 55 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సతినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలనీ , వ్యాధిని గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.బుధవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా టీబీ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది ప్రాణాంతకమైన వ్యాధి కాదని, నివారణతో వ్యాధిని అదుపు చేయవచ్చని, నిర్మూలన దిశగా వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వారం రోజులు జ్వరం, దగ్గు ఉన్నవారిని వెంటనే గుర్తించి ఆసుపత్రిలో రక్త, గళ్ళపరీక్షలు నిర్వహించి వారికి ఆరు నెలల లోపు వ్యాధిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల (చికిత్స కాలం మొత్తం) 500/- రూపాయలు పోషణ భత్యం (పోషకాహారం తీసుకోవడం కొరకు) ఇస్తారని, దీనివల్ల టిబి వ్యాధిగ్రస్తులు చికిత్స కాలంలో మంచి పోషకాహారం తీసుకోవడం కొరకు ఈ పోషణ బత్యం ఉపయోగపడుతుందని తెలిపారు.టీబీ నిర్ధారణ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రైవేట్ డాక్టర్ లు కుడా టీబీ పేషేంట్ లకు వైద్య చికిత్స అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జడ్పీసీఈఓ శ్రీనివాస్ , డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాత, డిఆర్డిఓ పీడీ శ్రీధర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో వేడుకగా

# ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రకృతి పులకరించే మరియు ఆరాదించే పండుగ బతుకమ్మ పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వైభవోపేతంగా పండుగ వాతవర్నాన్ని మైమరిపించే విధంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ముందస్తు బతుకమ్మ ఉత్సవ్ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైనారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోక్తంగా పాఠశాల ప్రాంగణంలో జ్యోతిప్రజ్వలన చేసి శ్రీ దుర్గామాత విగ్రహానికి పూజా కార్యక్రమం చేసి



ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలని మరియు ఉత్తమంగా వ్యవహరించాలని చెప్పారు. బొడ్డెమ్మ ఆరంభం నాటి నుండి మహాఅష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే హద్దుగా అన్నట్లు వివిధ రకాల జానపద గేయాలు, ప్రకృతి పులకరించే పాటలతో చూడచక్కగా వేడుకలను జరుపుకుంటారని వారు చెప్పారు. ఊరూ వాడా తేడా లేదనకుండా రెట్టింపు ఉత్సాహంతో పండుగను వైభవోపేతంగా నిర్వహించుకుంటారని, సమాజంలో ఐక్యత, ప్రేమ అనురాగాన్ని ఆవిష్కరించే పండుగ ఇదేనని తెలుపుతూ ప్రకృతి ఒడిలో దొరికేటువంటి వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి గౌరీమాత కృపను పొందుతారని చెప్పారు.ప్రత్యేకంగా ప్రాంగణంలో



నిర్వహించినటువంటి దసరా మహోత్సవ సంభరం అంభరానంటింది. శమి పూజ, వాహన పూజ, ఆయుధ పూజ, రావనాసుని వధ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. సుమారు 250 మంది విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు. అదే విధంగా సుమారు 500 పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసి వారి ఆనందాన్ని కోలాట ద్వారా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు అందరూ సహకరించాలి

## - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల టౌన్**



వయోవృద్ధులకు అన్ని తరాల వారు సహకరించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. బుధ వారం జగిత్యాల ఓల్డ్ హైస్కూలు ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ సిటిజెన్సు,అన్ని వర్గాల వారితో వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ,సామాజిక భద్రత,చట్టపరమైన రక్షణ కల్పించడానికి తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి.నరేశ్, ఆర్డీవో పి.మధుసూదన్, డి.పి.ఓ.రగువరన్,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,,సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు హరి ఆశోక్ కుమార్,,గౌరిశెట్టి విష్వనాథం,వెల్లుల ప్రకాష్ రావు, కాశీనాథం, ఎం.డి.యాకూబ్,సయ్యద్ యూసుఫ్,దేవేందర్ రావు,ఎం.డి ఎక్బాల్,గంగం జలజ,సఖి కోఆర్డినేటర్ జాన్సన్, పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక ప్రగతి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - రుద్రవరంలో ఇందిరా మహిళా శక్తి యూనిట్లు ప్రారంభం

**సూర్య వేములవాడ**

ఇందిరా మహిళా శక్తి పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో బ్యూటీ పార్లర్, వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఓపెన్ జిమ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అంబేద్కర్ స్వయం స్వశక్తి సంఘం వారి ఆధ్వర్యంలో డైరీ పార్లర్, శ్రీ లక్ష్మీ స్వయం స్వశక్తి సంఘం వారి ఆధ్వర్యంలో లేడీస్ ఎంపోరియంను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు అందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళను



కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో ముందుకు పోతున్నారన్నారు. ప్రతి ఏటా 20 వేల కోట్లు వెచ్చించి బ్యాంకు ద్వారా వారి జీవన ఉపాధిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతు మహిళా సాధికారికత లక్ష్యంగా ముందుకు పోతున్నా న్నారు. గతంలో మహిళలను లక్ష అధికారులు చేయడం లక్ష్యంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పావలా వడ్డీకి రుణాలు మంజూరు, తదుపరి కిరణ్ కుమార్ రెడ్డి వడ్డీలేని రుణాలను మంజూరు చేశారని గుర్తుచేశారు.మళ్లీ ప్రజా ప్రభుత్వంలో మహిళా అభివృద్ధి లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ముందుకు పోతుందని, జిల్లాలో ఇంచుమించు 9985 మహిళా సంఘాలలోని 109000 మంది సభ్యులు ఉన్న వారిలో ఎవరైతే ఉపాధి పరిశ్రమలు పెట్టుకోవడానికి ముందుకు వస్తున్నారో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 600 కోట్లుతో వారికి బ్యాంకు రుణాలు ఇప్పిస్తున్నాం తెలిపారు. 7079 మందికి యూనిట్ల కు ప్రస్తుతం 3030 మందికి నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు.మహిళలకు ఉపాధి కోసం 125 రకాల ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఉపాధి అవకాశాలపై విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడానికి కృషి చేస్తున్నారని, అందులో భాగంగా యువతకు ఉపయోగపడని ఓపెన్ జిమ్ కు భూమి పూజ నిర్వహించామని పేర్కొన్నారు. ముంపు గ్రామాల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. మహిళా తల్లులు ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రాజన్న ఆలయ స్థలం

# అక్రమించిన దుకాణ సముదాయాల తొలగింపు

**సూర్య వేములవాడ**



వేములవాడ రాజన్న ఆలయ జాత ర గ్రౌండ్ ఆలయ స్థలాన్ని ఆక్ర మించిన దుకాణ సముదాయాలను ఆలయ ఈవో సిబ్బందితో కలిసి తొలగింపజేశారు. ఈ సందర్భంగా యాత్రికులకు అసౌకర్యాని కల్పిస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ వినోద్ రెడ్డితో పాటు ఈఈ రాజేష్, డి ఈ మహిపాల్ రెడ్డి , ఏఈఓ శ్రవణ్, విజయ్, పర్యవేక్షకులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎస్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.



# వీఆర్ఏల కొంప ముంచిన 81 జీవో

## - దుమ్మెత్తి పోస్తున్న బాధిత కుటుంబాలు.. -చిన్నాభిన్నమవుతున్న బతుకులు..

## - ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే రిటైర్మెంట్ -కాంగ్రెస్ ప్రభుత్వంపైనే గంపెడాశలు..

**సూర్య ఉమ్మడి నిజామాబాద్ ప్రతినిధి**

గత ప్రభుత్వం తీసుకొచ్చిన 81 జీవో ప్రకారం రాష్ట్రంలోని వీఆర్ఏల బతుకులు చిన్నాభిన్నమవుతున్నాయి. అటు ఉద్యోగ భద్రత లేక ఇటు ఆర్థిక ప్రయోజనం పొందలేక రిటైర్మెంట్ కావడంతో వర్ణించలేని ఆవేదనతో కొట్టుమిట్టాడుతున్నారు. 2020 సంవత్సరంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఓ, విఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అనంతరం సర్దుబాటు విషయంలో వీఆర్ఏలకు ఏ స్కేల్ అమలు చేస్తూ ఇతర శాఖల్లోకి విలీనం చేసింది. దీనిలో భాగంగా జీవో 81, 85,98 నెంబర్ లను తీసుకొచ్చింది. దీంతో కొందరు వీఆర్ఏలు తమకు కెసిఆర్ ప్రభుత్వం అన్యాయం చేసిందని కోర్టుకు వెళ్లారు.కాగా పిటిషన్ ను విచారించిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవోలను రద్దు చేస్తూ స్టే విధించింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కోర్టు స్టే విధించిన విషయం బయటికి రావడంతో రాత్రికి రాత్రే నియామకాలు చేపట్టింది. సర్దుబాటు పేరుతో ఇతర జిల్లాల్లో సైతం వీఆర్ఏలను ఆయా డిపార్ట్మెంట్లలోకి పంపించి వేసింది.ఇదిలా ఉండగా 55 టు 61 సంవత్సరాల వయస్సు లోపు, 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏలను విభజించింది.





అయితే 61 సంవత్సరం పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. కానీ అమలు చేయలేక పోయింది. 55 నుండి 61 సంవత్సరాల వయస్సు కలిగిన వీఆర్ఏలకు వాలంటరీ రిటైర్మెంట్, మెడికల్ ఇన్వలిడేషన్ పెట్టుకునే అవకాశం లేకుండా చేసింది. ఇదిలా ఉండగా ప్రభుత్వం మారిపోయింది. కాంగ్రెస్ ప్రజా పాలన మొదలైంది. అయినప్పటికీ పూర్వ వీఆర్ఏల బతుకు రాతలు మారడం లేదు. రిటైర్మెంట్ పైన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు వస్తాయో రావో తెలియక అయోమయానికి గురవుతున్నారు.కాగా 55 టు 61 సంవత్సరాల వయస్సు లోపు వీఆర్ఏలు వారసత్వ ఉద్యోగాల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. చితికిన బతుకులను బాగు చేయాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో పాటు మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్, బిజెపి, సిపిఎం పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలను సైతం కలిసి తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. గత ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయాల వల్ల తమ బతుకులు ఆగమైపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కెసిఆర్ పై దుమ్మెత్తి పోస్తున్నారు. మా కుటుంబాల ఉసురు, శాపం తగిలి బిఆర్ఎస్ ప్రభుత్వం కొట్టుకొని పోయిందని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఆదుకోవాలి..జీవో 81 సవరణ చేయాలి... .చితికిన బతుకులను బాగు చేయగల శక్తి ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని పూర్వ వీఆర్ఏలు ముక్త కంఠంతో వేడుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వీఆర్ఏలను ఆదుకోవాలని వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తున్న సందర్భంగా జీవో నెంబర్ 81 ను సవరణ చేసి సహాయం చేయాలని ఆశిస్తున్నారు. సమస్య పరిష్కారానికి మార్గం చూపాలని వేడుకుంటున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల ఎలాంటి ఆర్థిక ప్రయోజనం పొందకుండానే రిటైర్మెంట్ అవుతుండడం బాదేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వో లకు వినతి పత్రాలు.. అన్యాయానికి గురైన వీఆర్ఏలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వోలకు వినతి పత్రాలు అందజేశారు. వీఆర్ఏ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను వేడుకుంటున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల అమాయకులైన దళిత కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని వినతి పత్రాల్లో పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 81 జీవోను సవరణ చేసి 55 టు 61 లోపు వీఆర్ఏల కుటుంబాల వారికి, 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఆరుగురు లబ్దిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య నాగిరెడ్డి పేట్**




నాగిరెడ్డి పేట్ మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని ఆరు గురు లబ్ధి దారులకు ఒక లక్షా 63 వేల రూపాయలు మంజూరైనట్టు వారు తెలిపారు. నాగిరెడ్డి పేటకు చెందిన లక్ష్మీ సావిత్రి కి 34 వేల రూపాయలు, గోపాల్ పేట కు చెందిన ప్రవళిక కు 11 వేల రూపాయలు, బోల్లారం గ్రామాలకు చెందిన సిద్దన్న కు 32 వేల రూపాయలు, పోచమ్మ కు 13 వేల రూపాయలు, వదల్పర్తి గ్రామానికి చెందిన లక్ష్మికి 46, 500 రూపాయలు,అక్కం పల్లి గ్రామానికి చెందిన రాములు కు 24 వేల రూపాయల చెక్కులు మంజూరైనట్టు, ఆయా గ్రామాల లబ్ధిదారులకు చెక్కులు పంపీణీ చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, యూత్ అధ్యక్షులు శ్రీరాం గౌడ్ , మైనారిటీ అధ్యక్షులు ఇమామ్, ఎస్సీ అధ్యక్షుడు జీవరత్నం, కార్యదర్శి మసూద్, సుధాకర్, సాయ గౌడ్, అనంతరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న బస్టాండ్ నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని. దీంతో ప్రయాణికులు రోడ్ల మీద నిలబడి బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తుందని. ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నారని బస్టాండ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుని నూతన బస్టాండ్ వినియోగంలోకి తీసుకురావాలని బీసీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు లింగమయ్య , బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు మార్లు సాయిబాబు, కుశలకంటి సాయిలు ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ కు మంగళా వారం వినతి పత్రాన్ని అందజేశారు.

## పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలి

**సూర్య రెంజల్**



గత సంవత్సరం అక్టోబర్ నెల పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ జిల్లా నాయకురాలు చామంతి లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం రెంజల్ మండలం విద్యాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వినతి పత్రాన్ని అందజేశారు. గత సంవత్సరం అక్టోబర్ నెలలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నాను చేపట్టిన దానిని దృష్టిలో పెట్టుకుని మండల విద్యాధికారి అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనపు బిల్లును ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో ఎక్కడ కూడా అక్టోబర్ నెల బిల్లును నిలిపివేయకుండా ఏజెన్సీ నిర్వాహకులకు అందించడం జరిగిందని అన్నారు. విద్యాశాఖ అధికారి వెంటనే అక్టోబర్ నెలకు సంబంధించిన బిల్లును విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు సుమేదా, లక్ష్మీ, శిరీష, కవిత, స్వప్న, గంగామణి, సాయిలు, శివ, ఉన్నారు.

## మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ ప్రమాణ స్వీకారానికి ఎంపీకి ఆహ్వానం

**సూర్య ఎల్లారెడ్డి**



ఈ నెల 27 న ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా మారెడ్డి రజిత వెంకట్ రాం రెడ్డి ప్రమాణ స్వీకారం ఉన్నందున బుధవారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు ఎంపీ సురేష్ షెట్కార్ కు మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందచేశారు.ఎంపీని కలిసిన వారిలో ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అరీఫ్,మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సొసైటీ చెర్మన్ బోండ్ల సాయిలు,మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,గంట సాయిలు,మాజి ఎంపిటిసి షెకెవత్ అలీ, బిక్కనూర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, పద్మారావ్ తదితరులు ఉన్నారు.

## రైతు భరోసాను వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలి

**సూర్య ఎడపల్లి**



ఎడపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ బోధన్ డివిజన్ నాయకులు గుమ్మల గంగాధర్ రైతు భరోసాను 15వేల రూపాయలను రైతు ఖాతాల్లో వెంటనే జమ చేయాలంటూ, దీంతోపాటు ఇప్పటివరకు రైతుల రుణమాఫీ కానీ వారికి రెండు లక్షల రుణమాఫీ చేయాలంటూ డిప్యూటీ తాసిల్దార్ అనూష కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీల మేరకు వృద్ధాప్య పింఛన్లకు 4000 రూపాయలు, పేదలైన ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు, పంట పండించిన రైతులు సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పార్వతి రాజేశ్వర్, షేక్ నజీర్, కాశ రవి, శ్రీపతి మల్లేష్ కొండా లక్ష్మణ్ పోశెట్టి పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు విఆర్ఏ వారసుల వినతి పత్రం

**సూర్య ఎడపల్లి**



60 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఎడపల్లి తహసీల్దార్ ధన్వాల్ కు ఎడపల్లి వీఆర్ఏ వారసులు వినతి పత్రం అందజేశారు.బోధన్ డివిజన్ అధ్యక్షుడు కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణలో రాష్ట్రంలో 20వేల పైగా వీఆర్ఏలు ఉండగా,అందులో 16 వేలకు పైల వీఆర్ఏలకు జీవో 81,85 అధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించి, మరో 3797 మందిని మరిచిందన్నారు. 61పై బడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గత ప్రభుత్వం జారీ చేసిన 81, 85 జీవోలను తక్షణమే అమలు చేసి ,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కోరుతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వీఆర్ఏ వారసులను ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు జిల్లాలోని 400 మంది,61 వయసు పైబడిన వీఆర్ఏలు,వారి వారసులు మరో సారి ఉద్యమించక తప్పదని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బోధన్ డివిజన్ అధ్యక్షుడు. కరుణాకర్, మండలాల అధ్యక్షులు రత్నాకర్, శివ, అబ్బులు తదితరులున్నారు.

## ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

**- ఎమ్మెల్యే కె.వి.ఆర్**

**సూర్య బిక్కనూర్**



ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో 75 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కళ్యాణ లక్ష్మి లో భాగంగా లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని, అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్,, ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డి గారి రమేష్ రెడ్డి, బండి రాములు, మహిళా మోర్చా అధ్యక్షురాలు మాలే లక్ష్మి, ఓ బి సి మండల అధ్యక్షుడు చిన్నోళ్ల శంకర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి గౌడ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫి చెయ్యాలి

**- అంతంపల్లి విండో తీర్మానం**

**సూర్య బిక్కనూర్**




అర్హులైన రైతులకు ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణ మాఫీ చేయాలని మండలంలోని అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. బుధవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో విండో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వల కొండ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఎకరానికి 15 వేల చొప్పున చెల్లించాలని తీర్మానించారు. వరి ధాన్యానికి క్వింటాలుకు అన్ని రకాల కు 500 రూపాయల బోనస్ చెల్లించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు బంగ్లా రాజిరెడ్డి, సొసైటీ సీఈఓ శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అంగవైకల్యాన్ని గుర్తించే ప్రయత్నం చేయాలి

## - జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



పాఠశాల స్థాయిలోని వైకల్యాన్ని గుర్తించే ప్రయత్నం చేయాలని సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం జిల్లా కోఆర్డినేటర్ సిఎంఓ పడకంటి శ్రీనివాస్ రావు అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పర్కిట్ మోడల్ స్కూల్లో మండల విద్యాధికారి రాజగంగారం ఆధ్వర్యంలో ఆర్మూర్ ఆలూర్ మండలాల ప్రధానోపాధ్యాయులకు ప్రాశస్త్ యాప్ గురించి అవగాహన శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థుల్లో ఉన్న వైకల్యాన్ని పరిశీలించి ప్రశాస్త్ యాప్ లో నమోదు చేసే బాధ్యత ప్రధానో పాధ్యాయులతో పాటు ఆయా తరగతి ఉపాధ్యాయులపై ఉంటుందని సూచించారు. విద్యార్థుల్లో గుర్తించిన వైకల్యాలను మదింపు చేయడానికి సమగ్ర శిక్ష ఎన్సిఈఆర్టి ఆధ్వర్యంలో ప్రశస్త ను రూపొందించుతామన్నారు. ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతి ఒక్క విద్యార్థిని పరిశీలించి రిపోర్టును యాప్ లో పొందుపరచాలని సూచించారు. యాప్ ఫేజ్-1- లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకునే విధానాన్ని స్పెషల్ టీచర్ రామకృష్ణ ఐ ఈ ఆర్ పి లు సునీల్ కిషన్ సురేష్ లు వివరించారు. ఫేజ్-2 లో ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ దివ్యాంగులను నిర్ధారిస్తారన్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం గుర్తించిన 21 వైకల్యాలను పాఠశాల స్థాయిలోని గుర్తించి ప్రశస్త యాప్ లో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆలూర్ మండల విద్యాధికారి నరేందర్, పెర్కిట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఆర్మూర్, ఆలూర్ మండలాలకు చెందిన ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు సంతోష్ లత తదితరులు పాల్గొన్నారు.

## రసాభాసగా మహాజన సభ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంఛార్జి చైర్మెన్ బురోళ్ల అశోక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన 85 వ,మహాజన సభ రసాభాసగా కొనసాగింది.సంఘంలో సుమారు కొన్ని లక్షల అవకతవకలకు గత చైర్మెన్, పాలక మండలి సభ్యులు అవినీతికి పాల్పడ్డారని పరపతి సంఘ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సంఘా కార్యవర్గ సభ్యులకు,రైతులకు కొంత సేపు వాగ్వాదం నెలకొంది.కొన్ని లక్షల నిధులు దుర్వినియోగం జరిగినప్పటికీ ఎలాంటి రికవరీ చేయలేదు.రైతులు అప్పట్లోనే ఎల్ టి లోన్ లు చెల్లిస్తే సహకార సంఘ రసీదులు ఇచ్చి నగదును మాత్రం సంఘంలో జమా చేయలేదన్నారు.ప్రస్తుతం ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేయడానికి సభ్యులందరూ తీర్మానం చేశారు.దుర్వినియోగమైన నిధులు రికవరీ చేయాలని సంఘ సభ్యులు,సహకార సిబ్బందిపై ఒత్తిడి తెచ్చారు.ఈ విషయాన్ని డిసిఓ వద్దకు తీసుకువెళ్తామని ఆయన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పీఏసిఎస్ చైర్మెన్ బురోళ్ల అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ముట కాశీనాథ్,రమేష్,హర్జు నాయక్,గంగారాం, ప్రసాద్,మాజీఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,కార్యదర్శిప్రవీణ్,విజయ్,నవీన్,శ్యామ్,రైతులు,పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీల వైఫల్యాలపై త్వరలో రైతు ఉద్యమం

**సూర్య సదాశివనగర్**



రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా గాంధీ జయంతి తర్వాత పార్టీలకు అతీతంగా రైతు ఉద్యమాన్ని చేపడతామని బారాస సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు, జిల్లా బీసీ నాయకుడు కలాలి సాయగౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి ఈ నెలాఖరు వరకు మిగిలిన రైతుల రుణమాఫీ చేస్తామని ప్రకటించడం వల్ల సెప్టెంబర్ 30 వరకు ప్రభుత్వానికి గడువిస్తున్నామన్నారు. మంత్రి మాట నిలబెట్టుకుంటే రైతుల తరఫున ఎలాంటి ఆందోళన చేయమని హామీ అమలు కాకపోతే రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఖరీఫ్ పంటలు చేతికొస్తున్నప్పటికీ రైతు బంధు ఇంతవరకు రైతులకు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. మాటలు కోటలు దాటిన కాళ్లు గడప దాటడం లేదన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరాన 15000 చొప్పున ఖరీఫ్ రబ్బీకి సంబంధించి వెంటనే నిధులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. గత బారాస ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పండుగగా మార్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను కాదని కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు నమ్మి ఓటు వేసి నందుకు ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని అలాగే రైతు భరోసా కింద పదిహేను వేలు ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు చాకలింగం, సీనియర్ నాయకుడు సంకి లింగం తదితరులు పాల్గొన్నారు.

## టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ ప్రారంభం

**సూర్య జగిత్యాల**




జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యం.డి. సమీయోద్దీన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతేవాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో బుధవారం టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0 ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతకు, ప్రజలకు అవగాహన కల్పించి సిబ్బంది తోపాటు ప్రతిజ్ఞ చేసి, 60 రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు గ్రామాలలో ప్రజలకు పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను, అలవాటు మానుకోవడం పై అవగాహనా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహ%శీ%చాలని తెలిపారు. పొగాకు సంబందించిన ఉత్పత్తులైన - ఖైని, జర్ధ, గుట్కా, సిగరెట్, బీడీలు,చుట్టాలు, పాన్ మషాల వినియోగించడం వలన వచ్చె అనారోగ్య సమస్యలు నోరు,గొంతు,ప్రేగులు, ఊపిరితిత్తులు,గుండె మొదలగు వాటికి క్యాన్సర్ వచ్చె ప్రమాదం ఎక్కువ కావున ఈ విషయాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ చైతన్య పరుచాలన్నారు. అంతేకాకుండా ఆడ,మగ వ్యాత్యాసం లేకుండా ముఖ్యముగా యువకులు సామాజిక మాధ్యమాల్లో వచ్చె ప్రకటనలకు, సినిమా సన్నివేశాలకు, ముఖ్యంగా చిన్నపిల్లలు ఆకర్షితులై అలవాట్ల బారిన పడి వారి ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టవద్దని తెలిపారు. కావున ప్రజలు పొగాకు సంబంధిత ఉత్పతులకు దూరంగా ఉండి మీ విలువైన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలిసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. ఏ . శ్రీనివాస్, డా. అర్చన, డా. జైపాల్ రెడ్డి, వైద్యాధికారి డా. స్వాతి లక్ష్మణ్, హెచ్. ఈ. కే. భూమేశ్వర్, పర్యవేక్షకులు బి. మురళీధర్, యం. శ్యాం సుందర్, డి ఐ . శ్యాం సుందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ. అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతా కీ భాగీదారీలో డ్రాయింగ్ కాంపిటీషన్

**సూర్య -కోరుట్ల**




స్వచ్ఛతహి సేవ లో భాగంగా బుధవారం మునిసిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు కల్లూరు రోడ్డు లో గాల %గ్లాూ +×=ూా% పాఠశాలలో ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలను, తడి పొడి చెత్త వేరు చేసే విధానాన్ని వివరించి డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది.ఇందులో 282 విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన డ్రాయింగ్స్ స్వచ్ఛతకు అద్దం పట్టేలా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉం చడం ద్వారా కోరుట్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకోవచ్చుఅని పిల్లలు చెప్పారు.ఈ కార్యక్రమంలోఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెస్ట్ అంగన్వాడి టీచర్‌గా గోలి కరుణ జ్యోతి

**సూర్య ఆర్మూర్ రూరల్**

బెస్ట్ అంగన్వాడి టీచర్‌గా గోలి కరుణ జ్యోతి బుధవారం అవార్డు అందుకున్నారు. ఆర్మూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గోవింద్ పెట్ గ్రామ అంగన్వాడి టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 1 వ తేదీ నుండి ప్రారంభమైన అభియాన్ పోషణ మాసంలో పిల్లలకు గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో గుర్తించారు. అదేవిధంగా అంగన్వాడి సెంటర్ నిర్వహణలో సేవలు అందించిన విషయాన్ని అధికారులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఐసిడిఎస్ అధికారిని రసూల్ బి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. గోలి కరుణ జ్యోతి మాట్లాడుతూ బెస్ట్ టీచర్ గ ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. పిల్లలు, గర్భవతులు బాలింతలకు మరింత సేవ చేసే భాగ్యం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివోలు, ఏసీడీపీఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేయాలి

### - అర్డివోకు వినతి పత్రాన్ని అందించిన నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ని జీవధాన్ హై స్కూల్లో మంగళా వారం జరిగిన సంఘటన ను ఖండిస్తూ బుధవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఆర్.డి.ఓ కార్యాలయంలో ఎంఐఎం పార్టీ, ఎం.ఎస్.పీ పార్టీ ఆధ్వర్యంలో ఆర్.డి.ఓ మన్నే ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందనీ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ పసి పాపపై అగాధ్యానికి అగయిత్యానికి పాల్పడిన నాగరాజుని నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని బాధితురాలిని న్యాయం చేయాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని నష్టపరిహారం 25 లక్షల రూపాయలు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని కుటుంబంలో ఒకరిని ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆడపిల్లల కోసం మహిళా పి ఈ టి నియమించాలనీ ప్రతి పాఠశాల పైన షీ టీం నిఘ ఉంచాలని ప్రతి నెల అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో కంతి పద్మారావు మాదిగ కామారెడ్డి జిల్లా ఎంఎస్పి పార్టీ ఇంచార్జ్, ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ రజాక్, దళిత నాయకుడు చెర్ల సాయిలు పాల్గొన్నారు.

## గోదావరిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**సూర్య రెంజల్**



మండలంలోని గోదావరి నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ఈ.సాయన్న తెలిపారు. బుధ వారం ఉదయం రెంజల్ మండలం లోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి పుష్కర ఘాటు వద్ద గుర్తుతెలియని యువకుడి మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, అక్కడికి వెళ్లి చూడగా 25 నుంచి 30 సంవత్సరాలలోపు యువకుడి మృతదేహం ఉన్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడు చామన చాయ రంగులో, మృతుడిపై బ్రౌన్ రంగు టీ షర్ట్, నీలిరంగు జీన్ పాయింట్ ఉన్నాయన్నారు. టీ షర్టు పై శంకర్ ఇంజనీరింగ్ కంపెనీ నిజామాబాద్ అని ముద్ర ఉందని ఎస్ఐ పేర్కొన్నారు. ఎవరైనా సంబంధించిన వ్యక్తులు 8712659874 ఎస్సై నంబర్ కు సంప్రదించవలసినదిగా కోరారు. మృతదేహాన్ని ప్రస్తుతానికి బోధన్ ఏరియా ఆసుపత్రిలోని ఉంచినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలకు ఎం.ఈ.ఓల నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలకు ఎం.ఈ.ఓ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెద్దపల్లి - టి. సురేందర్ కుమార్, సుల్తానాబాద్ - ఎ. రాజయ్య, మంథని - డి. లక్ష్మి, ధర్మారం - పి. ఛాయాదేవి, ఎలిగేడు - ఎ. నరేంద్రాచారి, ఓదెల - వై. రమేష్, శ్రీరాంపూర్ - ఎస్. మహేష్, జూలపల్లి - కె. సరస్వతి, రామగుండం-జి.చంద్రయ్య, పాలకుర్తి - టి. విమల, అంతర్గాం - కె. ఏకాంబార్, కమాన్ పూర్ - ఐ. విజయ్ కుమార్, ముత్తారం - ఇ. ఓదెలు, రామగిరి - కొమురయ్య లను నియమించారు.

## కార్మిక శాఖ అధికారిని మర్యాద పూర్వకంగా కలిసిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం సభ్యులు

**సూర్య ఎండపల్లి**



జగిత్యాల జిల్లాకు నూతనంగా వచ్చిన కార్మిక శాఖ అధికారి అనిల్ ఖాదన్ ని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎనగందుల గంగయ్య , జిల్లా ఇంచార్జ్ ఓరగంటి జాన్ ప్రధాన కార్యదర్శి పోచమల్లు జిల్లా కార్యదర్శి దుంపేటి రమేష్ బుగ్గరాం మండల అధ్యక్షులు పెద్ది రాజు పెగడపల్లి మండల అధ్యక్షులు బాబు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు

## అప్పారావుపేట అక్రమ లే అవుట్‌లో పర్మిషన్‌లు రద్దుచేసి కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

### - అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాధు చేసిన రవీందర్ రెడ్డి



**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేట గ్రామంలోని అక్రమ లే అవుట్ లలో గ్రామ పంచాయతి ఇన్చార్జి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు పంచాయతి రాజ్ చట్టంలో లేని విధంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ అక్రమంగా పర్మిసన్లు ఇచ్చారు అని దీని పై పూర్తి స్తాయిలో విచారణ చేసి అక్రమంగా ఇచ్చిన పర్మిసన్లు రద్దు చేసి గ్రామ పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లును సస్పెండ్ చేయాలి అని బిజెపి మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి బుదవారం కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డికి ఫిర్యాధు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి పూర్తి స్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగ బిజెపి మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అప్పారావుపేట గ్రామంలో అక్రమ లే అవుట్ లలో ఒకే రోజు పదికి పైగా అక్రమంగా ప్రస్తుత గ్రామ పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు పర్మిసన్లు ఇచ్చారు. ఇతనిపై చర్యలు తీసుకోవాలి అని ఉన్నత అధికారులను కోరారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన గ్రామ పంచాయతి కార్యదర్శి స్రవంతి ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేవు అని అక్రమ లే అవుట్ లలో ఎలాంటి పర్మిషన్లు ఇవ్వం అని అప్పుడు రిజక్ట్ చేయడం జరిగింది. ప్రతి లే అవుట్ లో పది శాతం భూమి నీ గ్రామ పంచాయతి కి ఇవ్వాలని అలా ఇస్తేనే లే అవుట్ లకు పర్మిషన్లు ఇస్తామని తేల్చి చెప్పి అనేక సార్లు పర్మిషన్లు ఇవ్వకుండా రిజక్ట్ చేశారు. ప్రస్తుత గ్రామ పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు ఒకే రోజు పదికి పైగా నిబంధనలు తుంగలో తొక్కి పర్మిషన్లు ఇవ్వడం వెనక మతలాబు ఏంటో అని గ్రామ ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయి అని అన్నారు. దీనిపై వెంటనే ఉన్నత అధికారులు స్పందించి అక్రమంగా ఇచ్చిన పర్మిషన్లు రద్దు చేసి గ్రామ పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు ను సస్పెండ్ చేయాలి అని రవీందర్ రెడ్డి కోరారు. లేని పక్షంలో గ్రామ ప్రజలు అందరం కలిసి మండల పరిషత్ కార్యాలయం ను కలెక్టర్ కార్యాలయంలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అప్పారావు పేట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు క్రమశిక్షణతో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### - వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి



**సూర్య వేములవాడ**

విద్యార్థినులు క్రమశిక్షణతో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థినులకు బ్లాంకెట్స్ అందజేశారు.

**ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ**

విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని క్రమశిక్షణ పట్టుదల ఓపికతో కష్టపడినప్పుడు మంచి విజయాలు సాధిస్తారన్నారు. ఉన్నత ఆశయాలు,చదువులో ముందంజ సమాజంలో రేపు గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్తినిలు క్రమశిక్షణ, సామర్థ్యం, పాజిటివ్ ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. ఉన్నతమైన లక్ష్యలను ఏర్పరచుకుని చదివి మీ తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. సమయాన్ని వృధా చేయకుండా ఏర్పరుచుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలన్నారు. ఫెల్యూర్ అనేది మీ విజయానికి తొలి మెట్టు అని ఫెల్యూర్ రాగానే నిరాశ చెందకుండా పట్టుదలతోశ్రమించాలన్నారు. జిల్లాలో షీ టీమ్ సమర్థవంతంగా మహిళ రక్షణనే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. జిల్లాలో షీ టీమ్ సిబ్బంది ప్రతిరోజు బస్టాండ్, పాఠశాలల్లో, కళాశాలాలో మహిళలు పని చేయు ప్రదేశాల్లో నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. సోషల్ మీడియా ద్వారా గాని ఇబ్బందులకు గురిచేసిన,ఈవ్ టిసింగ్ చేసిన ఎవరైనా వెంబడిస్తే వెంటేనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425కి లేదా డయల్ 100 కి సమాచారం అందివ్వాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడటం జరుగుతున్నరు.ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వీరప్రసాద్, కళాశాల సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా బోనగిరి ప్రభాకర్



**సూర్య వెల్గటూర్**

వెల్గటూర్ మండల విద్యాధికారిగా చెగ్యాం ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి ప్రభాకర్ బుధవా రం బాధ్యతలు స్వీకరించారు.విద్యార్థులో అభ్యసన సామర్థ్యాలు పెంపునకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను పర్యవేక్షిం చేందుకు సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను నోడల్ అధికారులుగా నియమించారు. ప్రస్తుతం వారిని మండల విద్యాధికారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. విద్యాశాఖ వరంగల్ ఆర్జెడి గారి ఉత్తర్వుల మేరకు ఆయన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. దీంతోపాటు ఎండ పల్లి మొదటి మండల విద్యాధికారిగా గొల్ల కోట ప్రధానోపాధ్యాయులు రామచంద్రం పదవి బాధ్యతలు చేపట్టారు.

## ఈనెల 29న కోరుట్లలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

**సూర్య-కోరుట్ల**

ఈనెల 29న కోరుట్లమినీ స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి, Ch. శంకర్ ప్రకటనలో తెలిపారు ఈ పోటీల్లో బాల బాలికలు 14,16,18,20 సంవత్సరాలు రన్నింగ్ పోటీలు 100 మీటర్లు 200 మీటర్లు 1000 మీటర్లు 60 మీటర్స్ 600 మీటర్స్ రన్నింగ్ పోటీలు ఉంటాయని అలాగే షాట్ పుట్, జావలిన్ త్రో 3000 మీటర్స్ వాకింగ్ రేస్ 5000 మీటర్స్ వాకింగ్ రేస్ తదితర పోటీలు నిర్వహిస్తామని ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను వచ్చేనెల హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపించడం జరుగుతుంది అని ఏలేటి ముత్తయ్య రెడ్డి జిల్లా సంఘ సభ్యులు Ch.శంకర్ తెలిపారు. ముందుగా ఆన్లైన్ ఎంట్రీస్ వాట్సాప్ ద్వారా ఈనెల 28 శనివారం సాయంత్రం వరకు జిల్లాలోని అన్ని పాఠశాల నుండి వారి యొక్క పాఠశాల లెటర్ ప్యాడ్ మీద వారి వివరాలను పంపించాలని కోరారు.

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర మానిటరింగ్ అధికారులు



**సూర్య, కథలాపూర్**

మండలంలోని సిరికొండ, దుంపెంట అంగన్వాడీ కేంద్రాలను బుదవారం రాష్ట్ర మానిటరింగ్ అధికారులు రాహుల్, రావణ్‌లు తనిఖీ చేశారు. ఆహార నిల్వల నాణ్యత విచారణ తేదీలను, చిన్నారుల ఉచిత పాఠశాల కార్యక్రమాలు, ఆట, పాట కథల ద్వారా చేసే విద్యా బోధనను పరిశీలించారు. దుంపేట-కేంద్రంలో పరిసరాలను, ఆహార నిల్వలు, గ్రోత్ మానిటరింగ్ పరికరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి నరేష్, ఈవో పవిత్ర, జిల్లా పోషణ అభియాన్ అధికారి మధు కుమార్, మెట్ పల్లి ప్రాజెక్టు సి డి పి వో మణెమ్మ, ప్రాజెక్టు విసి ప్రశాంత్, మండల సూపర్ వైజర్ అహేమాది అజీజ్, అంగన్వాడీ ఉపాద్యాయురాలు, పిల్లలు తదితరులు ఉన్నారు.

## వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల

**సూర్య, మల్యాల**

మల్యాల మండలంలోని రాజారం తక్కలపల్లి గ్రామాల్లోవరి పంట పొలాలను బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారిని మంజుల పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు, కంకి నల్లి సుడిదోమ సన్న రకాలలో వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ సుడిదోమ సోకి ఉంటే పైమెట్రోజైన్ 200 గ్రాములు ఎకరానికి లేదా డైనోటెఫ్యూరాన్ 120 గ్రాములు ఎకరానికి చొప్పున మొదళ్లు తడిచే విధంగా పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే కాండంతోలుచు పురుగు నుండి పంటను ముందుగానే కాపాడుకోవడం కోసం కార్తప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరంత్రనిలిప్రోల్ 60ml ఎకరానికి చొప్పున కంకినల్లిని గమనించినచో ప్రాపర్గైట్ 400 ఎంఎల్ కార్బండజేమ్ ఒమ్యాంగోజేబ్ 600 గ్రాములు ఎకరానికి చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం

### - ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**సూర్య, కోరుట్ల**

సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం పట్టణంలోనిసంస్కృతి సేవా సమితి వ్యవస్థాపకులు జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పలకలు,బిస్కెట్లు,మిఠాయిలు పంపిణీ చేశారు.సంస్కృతి సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల వ్యవస్థాపకులు జీకురి నరేందర్ జన్మదినం సందర్భంగా కోరుట్ల శాసన సభ్యులు డా,,కల్వకుంట్ల సంజయ్ ఆయనకుజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే వారితో కలిసి కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట బీసీ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పలకలు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లడుతూ పుట్టినరోజు సందర్భంగా పార్టీలు,దుబారా ఖర్చులు చేయకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయడం హర్షణీయం అని నరేందర్ ను అభినందిచారు.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సంస్కృతి సేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

## వ్యాధుల బారిన పడిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**సూర్య, రాయికల్**

ప్రభుత్వ ఆసుపత్రిలో పెషేంట్లకు మెరిగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. రాయికల్ మండలం వడ్డె లింగాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ ఆస్పత్రిలోని ఓ.పి సేవలు, ఐపీ సేవలు, రికార్డ్స్,ల్యాబ్ రికార్డ్స్,ఐపీ,రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగు పరచాలని,రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు,ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన త్రాగునీరు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ,ఇతర వ్యాధుల ప్రబలుతున్న నేపథ్యంలో వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తీసేయించాలని, ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి శానిటేషన్ చేయించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసుధన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్,ఎమ్మార్వో,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



**సూర్య మెట్‌పల్లి**

పట్టణంలోని ఖాదీ ప్రతిష్టాన్‌లో షెటర్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని. అవకతవకలకు పాల్పడిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ కోరారు. ఈ మేరకు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొంద్ర అరుణ్, బొడ్ల ఆనంద్,పర్రె కైలాష్, బన్నీ, సన్నీ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కెజిఎఫ్ అండర్ 17లో వెల్గటూర్ జట్టు విజయం



**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా స్థాయిలో ఇటీవల నిర్వహించిన కె జి ఎఫ్ అండర్ 17 వాలీ బాల్ పోటిల్లో వెల్గటూర్ జట్టు రేచపల్లి జట్టు పై విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన సందర్బంగా ఎంఈఓ భోనగిరి ప్రభాకర్ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, పీడీలు సబ్బు జగన్, మహేష్, రాజకుమార్, కృష్ణవేణి, మండల కన్వీనర్ భూమేష్ లను అభినందించారు.

## ఎండపల్లి మండల తొలి విద్యాధికారిగా రామచంద్రం నియామకం

**సూర్య ఎండపల్లి**

ఉమ్మడి వెల్గటూర్ మండలం నుండి నూతనంగా ఏర్పడ్డ ఎండపల్లి మండలానికి తొలి ఇన్చార్జి విద్యాధికారిగా గుల్లకోట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామచంద్రం ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా బుధవారం ఎండపల్లి ఉన్నత పాఠశాలలోని కార్యాలయంలో మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఎండపల్లి మండలానికి తొలి విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని, మండల వ్యాప్తంగా పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# రామగుండం కమిషనరేట్ లో తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్

## -చట్టాల అమలు, అంతర్గత భద్రత, నేరాలను శాస్త్రీయంగా పరిష్కరించేందుకు ఎంతగానో దోహదపడుతుంది

## -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న పోలీస్ డ్యూటీ మీట్ లో భాగంగా బుధవారం ఇక్కడి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ డ్యూటీ మీట్ జరిగింది. ఇట్టి కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ లో భాగంగా తన పరిధిలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్, ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్, రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్, రిటన్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా యాంటి



సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్, పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 4 వ తేదీన రామగుండం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక కావడం జరుగుతుందని ఆరోజు ఎంపిక కాబడిన వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్ కీ ఎంపిక అవుతారని చెప్పారు. ఈ పోలీసు డ్యూటీ మీట్ ద్వారా చట్టాల అమలు, అంతర్గత భద్రత నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం, దర్యాప్తు చేసేందుకు పోలీసు అధికారులను, సిబ్బంది ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుంది సీపీ తెలిపారు. డ్యూటీ మీట్ లో పాల్గొనేవారు ఒకరి నుండి మరొకరు అనుభవాలు పంచుకోవడం ద్వారా వృత్తిపరమైన పనితీరు మెరుగుపడడమే కాకుండా వారి సామర్థ్యం మరింతగా పటిష్టం చేసుకోవచ్చని చెప్పారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులు సిబ్బంది జోన్ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచి రామగుండం కమిషనర్ కు మంచి పేరు తీసుకురావాలని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సురేంద్ర, ఆర్ఐ లు దామోదర్, వామనమూర్తి, సంపత్ మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సాహకాలు

## -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ -బల్దియా కార్యాలయంలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

**2 సూర్య-గోదావరిఖని:**

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తుందని రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యధిక నిధులు కేటాయించి అనేక ప్రోత్సాహకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వివరించారు. ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించడం జరుగుతుందని తెలిపారు. కుటీర పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక మహిళలు, స్వశక్తి మహిళలు ముందుకువస్తే ప్రభుత్వ పథకాల ద్వారా వారు వ్యాపారంలో



నిలదొక్కుకునేందుకు సహకారం అంది%శీ%చడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందడానికి స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి సహకారం అందించడానికి పట్టణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఏర్పాటు చేసిన మెప్మా విభాగం కృషి చేయాలని సూచించారు. తనకు కేటాయించిన డివిజన్ లో ని మహిళా సంఘాలకు ఇటీవల రూ.50 లక్షల వరకు బ్యాంక్ లి%శీ%కేజీ మంజూరు కావడానికి కృషి చేసిన సిఎల్ఆర్ పి కవితను ఎమ్మెల్యే అభినందించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన ఇందిరా మహిళా శక్తి విజయా రాణి క్యాంటీన్ నిర్వాహకులు పదిహేడవ డివిజన్ కు చెందిన సంతోషి మాత స్లమ్ లెవెల్ ఫెడరేషన్ సభ్యులు సుహాసిని , దీపిక, రాధలను సైతం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని స్వయం ఉపాధి పొందడానికి యూనిట్ల స్థాపనకై మహిళలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ , నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, పెద్దెల్లి ప్రకాష్, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డిఈ లు జమీల్, హన్మంతు నాయక్ , ఆర్ఐ శంకర్ రావు , మెప్మా టిఎంసి ఊర్మిళ, సిఓ లు శ్వేత, స్వరూప, స్వప్న, సిఎల్ఆర్ పి కవిత తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్సఫార్మర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను సెస్ ఛైర్మెన్ చిక్కల రామారావు తో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. అనంతరం మల్యాల గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కల్లంను ప్రభుత్వ విప్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ మల్యాల గ్రామంతో తనకు విడదీయారని అనుబంధం ఉందని అన్నారు. గతంలో మల్యాల గ్రామంలో కార్పస్ ఫండ్ కట్టకుండా వాటర్ ట్యాంకు నిర్మించుటకు కృషి చేసానని గుర్తు చేశారు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతున్నామన్నారు గతంలో జడ్పిటిసిగా ఉన్న సమయంలో అనేక నిదులతో మన ప్రాంతలో అనేక నిధులు వెచ్చించనని



పేరొన్నారు మల్యాల గ్రామంలో బ్యాంకు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. మల్యాల గ్రామంలో రైతుల కు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మల్యాల గ్రామంలో సభ పెట్టి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 1731 కోట్లు నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో అసెంబ్లీలో అచ్చైన పుస్తకాల్లో రాష్ట్రంలోని 9 ప్రధాన ప్రాజెక్టులో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును చేర్చి దానికి మొన్నటి బడ్జెట్లో 325 కోట్లు కేటాయించడం జరిగినది పేర్కొన్నారుచందుర్తి మండలం తో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని ఈ సందర్బంగా అన్నారు ఈ కార్యక్రమం లో తాజా మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ సింగిల్ విండో చేర్మెన్ శ్రీనివాస్ సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు నాయకులు చింతపంటి రామస్వామి భూమయ్య మండల గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదానం

**సూర్య, వీణవంక**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో విజయ్ బ్లడ్ బ్యాంక్ ఎంతగానో ముందుకు వెళ్తుంది. దీని వల్ల ఎంతో మందికి సహాయం అందడంతో ప్రజలు ఎంతగానో ఆదారిస్తున్నారు. ఈ బ్లడ్ బ్యాంక్ ని 2.6.2020 తేదీన ప్రారంభించారు. దీనిని స్థాపించిన వ్యక్తి వివి విజయ్ ఫౌండర్, ప్రెసిడెంట్ గా ఉన్నారు. రక్తం వలన ప్రజలు ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని తెలిసి ఈ బ్లడ్ బ్యాంక్ ని స్థాపించి అందరికి ఉచితంగా బ్లడ్ అందిస్తున్నారు. ఈ బ్లడ్ బ్యాంక్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అన్ని మండలాల వారిగా ఆన్ లైన్ బ్రాంచేస్ స్థాపించడం జరిగింది. ఇంత మంచి సంస్థను స్థాపించి ప్రజల అందరికి ఉచిత రక్త దానం చేస్తున్న ఫౌండర్ విజయ్ కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు ఈ సంస్థ వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడగలిగామని ఫౌండర్ విజయ్ తెలిపారు. ఇలాగే రానున్న రోజుల్లో ఈ బ్లడ్ బ్యాంక్ తరపున ఎంతో మందికి సహాయం అందాలని ప్రజలు కోరుతున్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కోర్కల్ గ్రామ మాజీ సర్పంచ్ మర్రి స్వామి తల్లి ఇటీవల మరణించారు. కాగా వారి కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి రాణి సురేందర్ రెడ్డి, వీణవంక మండల మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల సాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, హుజురాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య, మాజీ జెడ్పిటిసి బక్కారెడ్డి తదితరులు ఉన్నారు.

# దోమ, ఆకు ముడతను సమర్థవంతంగా ఎదుర్కొనే పురుగు మందు

**సూర్య కొత్తపల్లి**



పత్తి పంటలో ఆకుముడత,దోమ రోగాలను సమర్థవంతముగా ఎదుర్కొనే పురుగు మందు ట్రాక్టర్ బ్రాండ్ వారి షిన్వా, హెర్కుల్స్ అని ఆ కంపెనీ ప్రతినిధులు పేరుక్కోనారు. జిల్లా లోని కొత్తపల్లి మండలము రానీపూర్ గ్రామములోని బేరి రాజు పత్తి పంటను బుధవారము కంపెనీ ప్రతినిధులు సందర్శించారు.ఆకు ముడత,దోమ రోగాన్ని ఎదుర్కొనేందుకు రైతు రాజు శిన్వా, హెర్క్యుల్స్ పురుగు మందులను వాడారు.ఈ సందర్బంగా రైతు రాజు మాట్లాడారు.తమ పత్తి పంటను ఆకు,ముడత, దోమ గురై%శీ%దని తెలిపారు. దీని ఎదుర్కొనేందుకు పై పురుగు మందులు వాడాను అని చెప్పారు. ఈ మందులు సత్వర ఫలితాలను ఇస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సేల్స్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్ హరీష్ ,సేల్స్ ట్రైనీ శ్రీకాంత్ రైతులు చితుకురి శ్రీనివాస్, మహిపాల్,రాజు, కుమార్, వినోదు, అనిల్ ఇతరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 బుధవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ కె.వేంకటేశ్వర రావు(కె.వి.రావు) ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు తో పాటు ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.వేంకటేశ్వర రావు సింగరేణి సంస్థలో సుమారు 40 సంవత్సరాల పాటు వివిధ హెూదాలలో, వివిధ గనులు, విభాగాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఓసిపి-1ఎన్.రాధాక్రిష్ణ,ఫైనాన్స్ఎజిఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటు జీఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఓసిపి-2 ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.వెంకట రమణ, ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్ తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# వేలాడుతున్న కేబుల్ వైర్లు



## - పట్టించుకోని మున్సిపల్ అధికారులు
## - ప్రమాదాల బారిన పడుతున్నా ప్రజలు

**సూర్య మెట్‌పల్లి**

మెట్‌పల్లి పట్టణంలోని రోడ్ల మీద కేబుల్ తీగలు జనాన్ని పరేషాన్ చేస్తున్నాయి. టీవీ,ఇంటర్నెట్, టెలిఫోన్, వైఫై ఇలా రకరకాల కనెక్షన్ల వైర్లు విద్యుత్ స్తంభాలు, చెట్లకు కట్టలు కట్టలుగా వేలాడుతున్నాయి. ఈ వైర్లతో ప్రమాదాలు తప్పడం లేదంటున్నారు. ప్రజలు.పట్టణంలో ఉన్న 26 వార్డులలో ఎక్కడ చూసినా విద్యుత్ స్తంభాలకు, చెట్లకు కేబుల్ వైర్లు కుప్పలు తెప్పలుగా వేలాడుతున్నాయి. ఈ కేబుల్ వైర్లతో వర్షాకాలంలో ఎర్త్ వచ్చి షాక్ తగిలి ప్రమాదాల బారిన పడుతున్నారు. పట్టణంలోని పలు వార్డులలో తీగలు వేళ్లాడుతున్నాయి. కేబుల్ వైర్ల సమస్యలపై విద్యుత్ అధికారులు, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పట్టణ జనం. వర్షా కాలం వచ్చిందంటే బిక్కు బిక్కుమంటూ బతుకుతున్నా మంటున్నారు. ఏ వైర్ నుంచి ఎర్త్ వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.పట్టణంలో ఇంత పెద్ద సమస్య ఉన్నా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మండిపడుతున్నారు జనం. సంక్రాంతి పండగకు పిల్లలు పతంగులు ఎగురవేస్తున్నారు. చెట్లకు వేలాడుతున్న వైర్లకు పతంగులు తగలడంతో వాటిని తీసుకోడానికి వెళ్ళి ప్రమాదాల బారిన పడుతున్నారు. టూ వీలర్, ఫోర్ వీలర్, వెహికల్స్ పై వెళ్తున్న వారికీ ఈ ప్రమాదాలు తప్పడం లేదంటున్నారు పట్టణ వాసులు విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలు ఉన్న చోట చుట్టూ కంచె ఏర్పాటు చేయాలనీ కేబుల్ వైర్లను అండర్ గ్రౌండ్ లో వేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు పట్టణవాసులు. మెట్‌పల్లి పట్టణంలో మెయిన్ రోడ్ల మీదే కాదు... గల్లిల్లోనూ ఇలా చెట్లకు, విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లు వేలాడుతున్నాయి. ప్రాణాంతకంగా మారిన ఈ కేబుల్స్ తొలగించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేసున్నారు.

### కేబుల్ వైర్లు తొలగించాలి

**- పులిమామిడి ప్రవీణ్ కుమార్. స్థానికుడు**



పట్టణంలో ఎక్కడ చూసినా ప్రైవేట్ సంస్థలకు చెందిన కేబుల్ వైర్లు రోడ్లపై వేలడుతూ కనిపిస్తున్నాయి. వీటివలన వాహనదారులతో పాటు చిన్న పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారు.ఎక్కడ పడితే అక్కడ వేలాడుతున్న కేబుల్ వైర్లను మున్సిపల్ అధికారులు తొలగించాలి..

### ఇష్ట రీతిగా వైర్లు ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా. కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు**



పట్టణంలో పలు వార్డులలో కరెంట్ స్తంభాలకు, చెట్లకు ఇష్ట రీతిగా వివిధ రకాల కేబుల్ వైర్లను ఏర్పాటు చేసి వాటి రక్షణను మరచి ప్రమాదాలకు కారణం

# ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న...ఆశీర్వదించండి...

## - చట్టసభలో నిరుద్యోగుల సమస్య లపై పోరాడుతా
## - వాకర్స్ తో ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యల సాధనకు చట్టసభలో వారి పక్షాన పోరాటం చేస్తానని కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల నియోజక వర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్ సంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ,కేడీఆర్ పార్క్ లో వాకార్స్ ను కలసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు.అనంతరం ఎల్ఐసి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగం రాక, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారని అన్నారు. ఉద్యోగాల ఖాళీల భర్తీకి, డీఏ, ఇంక్రిమెంట్ల సాధనకు, ప్రైవేట్ విద్యాసం స్థల్లో పనిచేసే వారికి ఆరోగ్యకార్డులు, ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో అందించేలా కృషి చేస్తానన్నారు. నూతన విద్యా పాలసీ తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, దీనివల్ల ఇంటర్, పదో తరగతి బోర్డులు ఉంటాయా? లేదా? అనే సందే హాలు కలుగుతున్నాయని అన్నారు. దీనిపై ప్రభుత్వంతో చర్చించేందుకు, సమస్యల పరి ష్కారానికి తనను గెలిపించా లని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీగా గెలిచాక సేవకుడిగా ఉంటానని, తన వేతనాన్ని పేదల విద్యాభ్యాసం, నిరుద్యోగ సంక్షేమనిధి ఏర్పాటు చేసి కేటాయిస్తానని తెలిపారు. ప్రస్తుతం పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోం దన్నారు.ఈ కార్యక్రమంలో పీవీఎన్ఆర్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హనుమండ్ల రఘుపతిరెడ్డి, జనరల్ సెక్రటరి కొండ రవీందర్, వైస్ ప్రెసిడెంట్లు కర్ర సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పాలోజు రవీందర్, గౌరవ సలహాదారులు పిట్టల నర్సయ్య, చక్రధరస్వామి, శ్యాంసుందర్ రెడ్డి,బుస్సా శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, అనిల్, విజయ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా బాట పట్టాలి

## - మార్క్సిజమే ప్రతి సమస్యకు పరిష్కారం- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్

**సూర్య, ఇల్లందకుంట**



ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్కరు ఎర్ర జెండా బాటలో నడవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఇల్లందకుంట శాఖ మహాసభను మల్లయ్య అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ మహాసభల ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులను ఎదుం ్కొంటున్నార్నారని, పాలక వర్గ పార్టీలు సమస్యల వైపు , కన్నెత్తి చూడటం లేదని, ఎర్ర జెండా పార్టీ మాత్రమే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడు తుందన్నారు. సిపిఎం పార్టీ ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చిన ముందు ప్రజల పక్షాన నిలబడు తుందని వివరించారు. ఈ దేశంలో విద్యార్థులు యువకులు మహిళలు రైతులు కార్మికులు కష్టజీవుల పక్షాన న్యాయం కోసం నిలబడుతుందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రజలు పాల్గొని, విజయవంతం చేయాలన్నారు. సిపిఎం పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని, ఈ మహాసభలు గ్రామం ,వార్డు, స్థాయి నుంచి, మండలం, జిల్లా, రాష్ట్రం, జాతీయ,స్థాయిలో జరుగుతాయని, గత మూడు సంవత్సరాలుగా పార్టీ చేసిన కార్యక్రమాలు, నిర్మాణం సమీక్షించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు పోవడం కోసం అనేక చర్చలు ఈ మహాసభలో జరుగుతాయని, భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో నూతన శాఖ తిప్పర బోయిన శ్రీకాంత్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చేల్పూరి రాము, కొత్తూరి మల్లయ్య, గురుకుంట్ల కట్ట స్వామి, రాజేందర్, జంబుకం వెంకన్న, రవి, ఎల్లయ్య, పాల్గొన్నారు.

## మానేరు వాగులో గుర్తు తెలియని శవం లభ్యం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వాగు మానేరులో సుమారు 45 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు వయసు కలిగిన ఒక గుర్తుతెలియని మగ శవం లభ్యమైనట్లు ఎల్ఎండి ఎస్ఐ వివేక్ తెలిపారు. వ్యక్తి శవం గుర్తుపట్టని స్థితిలో ఉందని తెలిపారు. శవంపై నీలం, తెలుపు కలరు గల ప్యాకింగ్‌లో ప్యాక్ చేసి కనిపించగా కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అయిన వడ్లూరి అనిల్ కుమార్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో బుధవారం పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, బింగి కరుణాకర్, అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, ఉపాధ్యక్షులు తిప్పబత్తిని రాజు, సభ్యత్వ నమోదు కో ఆర్డినేటర్ కొలిపాక శ్రీనివాస్, కో కో ఆర్డినేటర్ నరాల రాజశేకర్, బూత్ అధ్యక్షులు మునిగంటి నాగరాజు, దేవేంద్ర, ఐత సందీప్, రమణ రెడ్డి, సాయికృష్ణ, అజార్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్, డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ ఐ అనూష**

**సూర్య, చొప్పదండి**



సైబర్ నేరాలు, డ్రగ్స్ పట్ల యువత అప్రమత్తంగా ఉండా లని చొప్పద ండి ఎస్ఐ గొల్ల పల్లి అనూష అన్నారు. చొప్పదండి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మార్గల్లో నేరాలు చేస్తున్నారని విద్యార్థులకు వివరించారు. అలాగే డ్రగ్స్, గంజాయి అనేక అమ్ముతున్నారని పౌడర్, చాక్లెట్ లు, సిగరెట్ లు వంటివి అమ్మితే విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు.వారి మాయలో మత్తులో పడితే విద్యార్థుల జీవితం అంధకారం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శరత్ రెడ్డి,పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ముదిగంటి సరోజన, మామిడాలపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా అందించే సాయంను వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు, పార్కు, కార్యాలయ పరిసరాల పరిశుభ్రతపై సమీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈ నెల 16వ తేదీ నుండి అక్టోబర్ 31 వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు ఎస్వోటు జిఎం జి.రఘుపతి, ఏరియా పర్యావరణ, పర్సనల్, సివిల్, ఆటవీ విభాగాల అధికారులతో కలిసి సెంటినరీ కాలనీలోని మార్కెట్ యార్డు, బస్ స్టేషన్, పార్క్ , జి.యం.కార్యాలయ పరిసరాలను సందర్శించి పరిశీలించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా గుర్తించిన ప్రదేశాలలో పరిశుభ్రత కోసం రూపొందించాల్సిన విధి విధానాలు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ విభాగాధిపతి పి.రాజేంద్రప్రసాద్, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, అటవీ అధికారి బి.కళ్యాణ్, సూపర్ వైజర్ యాకూబ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి...

## - ఆర్డీఓ ఆనంద్

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లలో జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సిరిసిల్ల ఆర్డీవో ఆనంద్ పిలుపునిచ్చారు.సిరిసిల్లలో అత్యంత ప్రతిష్టాత్మ కంగా జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేకకుండాత్మక వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 9 నుండి అత్యంత వైభవంగా జరుగుతుండగా మంగళవారం రోజున సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.సిరిసిల్ల ఆర్డీవో ఆనంద్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగక ఇందులో



మున్సిపల్,ఫైర్,పోలీస్,వైద్య ఆరోగ్యశాఖ,అన్ని పార్టీల నేతలతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.అనంతరం బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని,గోడపత్రులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సిరిసిల్లలో వైభవంగా జరిగే వార్షికో బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు.ఇందులో ముఖ్యంగా అండలమ్మ వారికి ఓడి బియ్యం,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం,దసరా సందర్భంగా అశ్వ వాహనంపై స్వామివారి ఊరేగింపు చివరగా రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్,నాగుల సత్యనారాయణ గౌడ్,దేవస్థానం మాజీ చైర్మన్ ఉప్పల విఠల్ రెడ్డి,కార్యనిర్వహణ అధికారి మారుతీ రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**



ఈనెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో సామరస్యంగా పరిష్కరించుకోదగ్గ కేసులను పరిష్కరించు కోవచ్చునని ఇట్టి అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసుల్లో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని చెప్పారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు ఇరువర్గాలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## రేషన్ దుకాణాలు పారదర్శకంగానే చేపట్టారు

**- చొప్పదండి ప్రకాష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

కేకే మహేందర్ రెడ్డిపై ఎలాంటి వ్యాఖ్యలు చేసిన ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ అన్నారు.సిరిసిల్లలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రేషన్ దుకాణాల ఖాళీల భర్తీ పారదర్శకంగా చేయడం జరిగిందని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.గత బి.ఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న దోపిడి బ్లాక్ మెయిల్ రాజకీయాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండవని,కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి పై మాట్లాడిన టిఆర్ఎస్ నాయకుడు గతాన్ని ఆలోచించి మాట్లాడాలని అన్నారు.సిరిసిల్ల నియోజకవర్గంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇష్టానుసారంగా అమ్ముకున్న రేషన్ షాపులు అక్రమ పీడీఎస్ రైస్ దందాలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో నిజమైన అర్హులకు రేషన్ షాపు నిర్వహణకు అవకాశం ఇవ్వాలని అర్హులను గుర్తించడానికి రాత పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను ఇంటర్వ్యూ ద్వారా పారదర్శకంగా ఎంపిక చేసి గుర్తించారని అన్నారు.ఇది ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమని కొంతమంది కావాలని రాజకీయంగా ఎదుర్కోలేని వ్యక్తులు కేకే గురించి తప్పుగా ప్రచారం చేస్తూ కావాలని అల్లర్లు సృష్టిస్తున్నారని అన్నారు.మీ పదేండ్ల పాలనలో ప్రశ్నించే ప్రతి గొంతుకలను నొక్కిన ఆలోచనలతో టిఆర్ఎస్ నాయకులు ఉన్నారని,ప్రజా నాయకుడు ముక్కుసూటి మనిషి మహేందర్ రెడ్డి గురించి తప్పుగా వాగడం సరికాదని హితవు పలికారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్,నీలి రవీందర్,కత్తెర దేవదాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుబాల వెంకటేశం,ఆడెపు జగన్,చేపూరి శ్రీనివాస్,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ చొప్పదండి ప్రమోద్,మాజీ డైరెక్టర్ రాజు,ఇరుకుల్ల భాస్కర్,గొల్లపల్లి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.






## ఈనెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలను ఈ నెల 27న ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతోత్సవ ఆహ్వానం పత్రాలను కమిటీ సభ్యులు స్థానిక చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా జయంతోత్సవ కమిటీ కన్వీనర్, పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు,తెలంగాణ సాయుధ పోరాట, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి ఆయన చేనేత కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి,బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేయడం మన అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు,వారి పూర్తి సహాయ సహకారాలతో సిరిసిల్ల మానేరు నది తీరాన విద్యానగర్ లో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ గావించుకొని ఆ ప్రాంతాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ జంక్షన్ గా నామకరణం చేసి అభివృద్ధి పరచుకోవడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం గత సంవత్సరం స్ఫూర్తితో సిరిసిల్ల పట్టణంలోని పద్మశాలి కుల బాంధవులు అన్ని కులాల వర్గాల సంఘాల నాయకులతో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసుకొని ఆ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27న ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతోత్సవ కమిటీ సభ్యులు,ప్రజా ప్రతినిధులు, పద్మశాలి కుల బాంధవులు,వివిధ కులాల,మతాల నాయకులు, పట్టణ ప్రముఖులు మొదలగు వారు పాల్గొన్నారు.

## పి సి సి అధ్యక్షుణ్ణి సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ (టి పి సి సి) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుధవారం గాంధీభవన్లో కలిసి సన్మానించారు. ఇటీవలే నూతనంగా నియమితులైన పిసిసి అధ్యక్షునికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గాంధీభవన్లో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలోభాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి కోరుట్ల నియోజకవర్గం లోని 100 పడకల ఆసుపత్రికి సంబంధించిన 54 మంది వైద్య సిబ్బంది ,ఇతర టెక్నికల్ సిబ్బంది డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటన్నింటిని తక్షణం భర్తీ చేయాలని ,అలాగే వైద్య పరికరాలు కూడా తక్షణం ఆసుపత్రికి మంజూరు చేయాలనీ వినతి పత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని జువ్వాడి కృష్ణారావు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

## సీనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో బాల సదన్, శిశు గృహ సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కె వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాల సదన్, శిశుగ్రహాలను సందర్శించారు.చిన్నారులతో ముచ్చటిస్తూ కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలిపారు. బాలసదన్, శిశు గృహాలలోని వంట, ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా శిశు గృహాలో ఉన్న పిల్లల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శిశు గృహము తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, పిల్లలకి అనారోగ్య సమస్య తలెత్తినప్పుడు ఆసుపత్రికి తీసుకెళ్లి వెంటనే చికిత్స చేపించాలని కోరారు.పిల్లల యొక్క ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని కోరారు. ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో బాలసదన్, శిశు గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం లోని మహిత పూర్ గ్రామం లో ఎంపి నిదులు రూ. 25 లక్షలతో అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,కలెక్టర్ సత్య ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు నిరువిరామంగా కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, సింగిల్ విండో ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గన్నె రాజీ రెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు, పడి గెలా రవీందర్ రెడ్డి,ఈఈ రహమాన్, ఎమ్మార్వో ఖయ్యాం,ఎంపిడిఓ చిరంజీవి,,అధికారులు పాల్గొన్నారు.

## అయ్యో.... నీకెంత కష్టం వచ్చింది... తల్లి..!!

**- అంత్యక్రియలకు విరాళాలు**

**సూర్య, హుజురాబాద్**



అలాంటి కష్టం.... పగవాడికి కూడా రావద్దు.... కట్టుకున్న భర్త.... అనారోగ్యంతో మృతి చెందితే... కాటికి చేర్చడానికి కాసులు లేక..... కన్నీటితో కొంగుచాపి..... డబ్బులను అడిగే దుస్థితి ఉండడంతో.... ఆమె ధైనస్థితిని చూచి అయ్యో.... నీకు ఎంత కష్టం వచ్చింది తల్లి...! అని ఆ బాధను చూసిన ప్రజలు ఆవేదన చెందుతున్నారు.... వివరాల్లోకి వెళితే.... హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన కోట లక్ష్మణ్ ప్రేమలత నిరుపేద కుటుంబీకులు. గ్రామంలో కూలీనాలీ చేసుకుని అద్దె ఇంట్లో జీవిస్తున్నారు. వారికున్న ఇద్దరి కూతుళ్ళ పెళ్లిళ్లు ఎలాగో చేశారు. కాగా ఇటీవల లక్ష్మణ్ అనారోగ్యానికి గురై బాధపడుతున్నాడు. మంగళవారం అకస్మాత్తుగా లక్ష్మణ్ కింద పడిపోయాడు. అతడిని ఆసుపత్రికి తీసుకొని వెళ్లడానికి భార్య ప్రేమలత... గ్రామస్తుల ఆర్థిక సహాయంతో వరంగల్ ఎంజీఎం కు తరలించింది. చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందాడు. భర్త మృతదేహాన్ని తీసుకొని బుధవారం ఇంటికి రాగా అద్దె ఇంటి యజమాని మృతదేహాన్ని పెట్టుకోవడానికి అంగీకరించకపోవడంతో ఊరు బయటనే మృతదేహాన్ని ఉంచింది. భర్త అంత్యక్రియలకు ఆమె వద్ద డబ్బులు లేకపోవడంతో ఆమెను పరామర్శించడానికి వచ్చిన వారిని అంత్యక్రియల కోసం డబ్బులు ఇవ్వాలని ఏడుస్తూ వేడుకుంది. దీంతో కొంతమంది తమకు తోచిన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో స్పందించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందించారు. మరి కొంతమంది ఫోన్ పే ద్వారా ఆమెకు డబ్బులు సహాయం చేయడంతో కూతుళ్లే తండ్రి అంత్యక్రియలు జరిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్ట్,రిమాండ్ కి తరలింపు

**సూర్య ముస్తాబాద్**

ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆవునూర్ గ్రామానికి చెందిన 3గురు వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బుధవారం ఉదయం 4గంటల ప్రాంతములో మనేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 5 ట్రాక్టర్ లను పట్టుకొని ముగ్గురు వ్యక్తులను రిమాండ్ కి తరలించినట్టు ఎస్సైగణేష్ తెలిపారు.

